

కలెక్టర్ నారాయణ రెడ్డిని కలిసిన తాండూరు మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న పరిమల్,కౌన్సిలర్లు

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## వీధి కుక్క దాడిలో 10 మందికి గాయాలు



కుక్క దాడిలో గాయపడిన వారిని పరామర్శిస్తున్న ఎంపిపి కొప్పు సుకన్య

**యాచారం, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :** యాచారం మండల కేంద్రంలో ఓ వీధి కుక్క 10 మందిని తీవ్రంగా గాయపరిచింది. సాగర్ రహదారిపై మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన ప్రజలు యాచారంలో ఎల్లమ్మ గుడి సమీపంలో ఉన్నారు. ఓ పిచ్చి కుక్క అందరినీ గాయపరుస్తూ పోయింది. దొరికిన వారిని దొరికినట్లు కరుసూ_ పోయింది. వీరందరినీ స్థానికుల సహాయం తో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మెరుగైన వైద్య చికిత్స కోసం ముగ్గురిని కోరంటి హాస్పిటల్‌కు తరలించారు. కుక్క దాడిలో గాయపడిన వారిని ఎంపిపి కొప్పు సుకన్య భాషా పరామర్శించారు.

# విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు

**-జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి**
**-నిర్లక్ష్యం వహించిన అధికారుల సస్పెన్షన్**



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్



విద్యార్థులకు సూచనలు అందిస్తున్న కలెక్టర్

**దోమ,ఫిబ్రవరి 23,ప్రభాతవార్త :** విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని వికారాబాద్ కలెక్టర్ నారాయణరెడ్డి అన్నారు.గురువారం వికారాబాద్ జిల్లా దోమ మండల పరిధిలోని దోర్నాల్‌పల్లి,దోమ మండల కేంద్రంలో అకస్మికంగా పర్యటించారు.ముందుగా మండల పరిధిలోని దోర్నాల్‌పల్లి గ్రామంలో పల్లె ప్రకృతివనం,డంపింగ్ యార్డ్ ,వైకుంఠదామం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల అంగన్‌వాడి కేంద్రంను పరిశీలించారు.గ్రామానికి సంబందించిన అభివృద్ధి పనులు చేయడంలో నిర్లక్ష్యం వహించిన దోర్నాల్‌పల్లి గ్రామ పంచాయతి కార్యదర్శి సురేష్,ఉపాది హమి పథకం టెక్నికల్ అసిస్టెంట్ నారాయణరెడ్డిని విధుల నుండి తొలగించారు.వీటితో పాటు దోమ మండల పంచాయతి అధికారి సురేష్,టెక్నికల్ అసిస్టెంట్ నారాయణరెడ్డి,గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్‌కు పదివేల చొప్పున జరిమాన విధించారు.పాఠశాలలో విద్యార్థుల చదువుపై ఆరా తీశారు.విద్యార్థులు శ్రద్దగా చదువుకుంటే భవిష్యత్తులో ఉన్నత స్థానానికి చేరుకోవచ్చని విద్యార్థులకు సూచించారు. అంగన్‌వాడి కేంద్రాన్ని సందర్శించి చిన్న పిల్లల వివరాలు అడిగి తెలుసుకున్నారు.వారికి నాణ్యమైన పోషకాహారంతో పాటు పాఠశాలపై భయం వీడేలా అంగన్‌వాడి ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామంలో సర్పంచులు అందుబాటులో ఉంటూ అభివృద్ది పనులు చేయాలని పని చేయని సర్పంచులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. నర్సరీలో ఉన్న మొక్కలు ఎప్పుడూ పచ్చగా ఉండాలని జాతీయ ఉపాది హమి పథకం పనులు చేయడంలో అలసత్వం పనికిరాదని భాద్యులపై కఠిన చర్యలు తప్పవని ఎవరి పరిధిలో వారు తమ పనిలో నిమగ్నమై ఉండాలని ప్రజలకు చేరువగా ఉంటూ వారికి సహాయం అందించాలని తెలిపారు.గ్రామంలో రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు తొలగించి హరితహారంలో నాటిన మొక్కలకు వాచర్లను నియమించుకుని వారితో పని చేయించి మొక్కలను జాగ్రత్తగా సంరక్షించాలని తెలిపారు.అనంతరం దోమ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం.తహసీల్దార్ కార్యాలయం గదులను పరిశీలించారు.మండల పరిషత్ కార్యాలయంలో వివిద శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సంచిత్ గంగ్వార్,పంచాయతి రాజ్ డిఇ ఉమేష్,డిపిఆర్ఓ ప్రభాకర్,దోమ తహసీల్దార్ షహిదాబేగం,ఎంపిడిఓ జయరాం,దోమ మండల సర్పంచుల సంఘం అద్యక్షుడు రాజిరెడ్డి,పిఆర్ఏఇ మణికుమార్,డిప్యూటి తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

# చేయి చేయి కలుపుదాం.... అందరికి అండగా ఉందాం

**- టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్**
**- ఫరూఖ్‌నగర్ మండల కేంద్రంలో హాత్ సే హాత్ జోడో యాత్ర**
**- భారీగా తరలివచ్చిన నాయకులు, మహిళలు**



ప్రజలతో మాట్లాడుతున్న వీర్లపల్లి శంకర్.

**షాద్‌నగర్, ఫిబ్రవరి 23, (ప్రభాతవార్త) :** రాష్ట్రాన్ని పట్టి పీడిస్తున్న కేసీఆర్ కుటుంబ పాలన ను తరిమి కొట్టడానికి మనమందరం ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైందని, చేయి చేయి కలుపుదాం... అందరికి అండగా ఉందాం... అంటూ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ హాత్ సే హాత్ జోడో యాత్ర సందర్భంగా ప్రజలకు పిలుపునిచ్చారు. టీపీసీసీ అధ్యక్షుడు ఇచ్చిన పిలుపు మేరకు వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో హాత్ సే హాత్ జోడో యాత్ర ఘనంగా నిర్వహిస్తున్నారు. గురువారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చెన్నయ్య ఆధ్వర్యంలో ఫరూఖ్‌నగర్ మండల కేంద్రంలోని 1వ, 10వ, 11వ 15వ వార్డులలో హాత్ సే హాత్ జోడో యాత్ర ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ ప్రతి వార్డులో గడప గడపకు వెళ్లి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను వివరిస్తూ వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఫరూఖ్‌నగర్ మండల కేంద్రంలోని నాగులపల్లి రోడ్డులో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రజలను ఉద్దేశించి వీర్లపల్లి శంకర్ ప్రసంగిస్తూ... హాత్ సే హాత్ జోడో యాత్రలో గడప గడపకు వెళుతున్నామని, ఏ గడపకు వెళ్లిన ప్రతి ఆడపడుచు కష్టంతో కనిపిస్తుందని, ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు హామీలను తుంగలో తొక్కి స్వలాభం కోసం పనిచేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు ఓట్లు వేస్తే గెలిచిన ముఖ్యమంత్రి నేడు ఆ ప్రజలనే విస్మరించటం సిగ్గుచేటని అన్నారు. నేడు రాష్ట్రంలో వృద్దులకు ఫించన్లు లేవు, విద్యార్థులకు ఫీజ్ రియంబర్స్‌మెంట్ లేవు, నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవు, పేదలకు డబుల్ బేడ్ రూం ఇండ్లు లేవు, ఏ వర్గానికి సరియైన న్యాయం లేకపోయిన ఇలాంటి నాయకులను తరిమి తరిమి కొట్టాలన్నారు. కేవలం తమ కుటుంబాలు బాగుంటే చాలు అనుకునే ఇలాంటి నాయకులకు వచ్చే ఎన్నికల్లో సరియైన గుణపాఠం చెప్పాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుపేదలను మరింత పేదవారిగా మార్చుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో 400లుగా ఉన్న సిలిండర్ నేడు 1200లు చేశారని, అదేవిధంగా చిన్న పిల్లలు తాగే పాల ప్యాకెట్లపై సహితం జీఎస్‌టీ వేసి ప్రజలను పీడిస్తున్నారని ఆయన మండి పడ్డారు. గతంలో కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రజల వద్దకే పాలన అన్న రీతిలో నడిచిందని ఆయన గుర్తు చేశారు. ప్రతి పేద వాడికి రేషన్ కార్డు అందించామని వృద్దులకు ఫించన్లు అందించామని, ఆరోగ్య శ్రీ కార్డు ప్రవేశపెట్టి ఎంతో మంది పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందేలా చూశామని ఆయన ఈ సందర్భంగా ప్రజలకు గుర్తు చేశారు. మళ్లీ ఇంది రమ్మ రాజ్యం రావాలంటే వచ్చే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలకు ఇచ్చిన హామీలను నేర్చుతామని ఆయన అన్నారు. మొట్ట మొదటగా రైతులకు ఏకకాలంలో 2లక్షల రుణమాఫీ చేస్తామని, ఆరోగ్య శ్రీ కార్డుకు 5 లక్షలు కేటాయించి ప్రజలు మరింత మెరుగైన వైద్యం చేయించుకోనేలా చూస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియామ్మ నేడు తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న నియంత పాలనను చూసి ఆవేదన చెందుతుందని అన్నారు.

**అడుగడుగున హాత్ సే హాత్ జోడో యాత్రకు బ్రహ్మరథం...**

వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో చేపట్టిన హాత్ సే హాత్ జోడో యాత్రకు ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం పడుతున్నారు. ఫరూక్‌నగర్ మండల కేంద్రంలో గురువారం కొనసాగిన పాదయాత్రకు సుమారు 1000 మందికి పైగా పాల్గొని ఆయన వెంట నేను సహితం అంటూ పాదయాత్ర చేశారు. పాదయాత్రలో కళాకారుల ఆటపాటలతో, మహిళ కార్యకర్తలతో కలిసి పెద్ద ఎత్తున గల్లీ గల్లీ తిరుగుతూ ప్రతి ఇంటికి వెళ్లి వారు పడుతున్న కష్టసుఖాలను తెలుసుకున్నారు. ప్రతి ఆడపడుచు బాధలను స్వయంగా తెలుసుకుంటున్న వీర్లపల్లి శంకర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తమ సమస్యలను అన్ని తీర్చుతామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు బాబర్‌ఖాన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్‌గౌడ్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి అందె మోహన్, ఖాదీర్, ఫరూఖ్‌నగర్ మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నాగలక్ష్మీ, ఎన్‌ఎస్‌యూఐ, కిసాన్ కాంగ్రెస్, మహిళ కాంగ్రెస్, అనుబంధ కమిటీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎస్టీ,ఎస్సీ కేసుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

**జిల్లా ఎస్పీ కోటిరెడ్డి**





**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** మహిళ సంబంధిత ఎస్‌సి,ఎస్‌టి కేసులలో నిర్లక్ష్యం వహిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ కోటిరెడ్డి హెచ్చరించారు.గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ కోటిరెడ్డి జిల్లా అధికారులతో గ్రేవ్ కేసులపై సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ముందుగా పోలీస్ స్టేషన్‌ల వారీగా గ్రేవ్ కేసులకు సంబంధించిన సమాచారం తెలుసుకొని గ్రేవ్ కేసుల యొక్క ఫైల్‌లు పరిశీలించారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ...పోలీస్ అధికారులు జిల్లాలో జరిగే గ్రేవ్ కేసుల పట్ల ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా వెంటనే వాటిపైన చర్యలు తీసుకోవాలని ముఖ్యంగా మహిళా సంబంధిత నేరాలు,ఎస్సీ,ఎస్టీ నేరలలో మరియు పోక్సో నేరలలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని,గ్రేవ్ కేసులు నమోదు అయినా వెంటనే ఉన్నత అధికారులకు తెలియజేయాలని ఏమైనా సలహాలు,సూచనలు అవసరం ఉన్నత ఎలాంటి జాప్యం లేకుండా అధికారులకు తెలియజేయాలని వెంటనే అధికారులు నేరస్థలం పరిశీలించి,బాధితులకు రక్షణ కల్పించాలని,ఫోక్సో కేసులు,ఎస్స్,ఎస్టీ కేసులలో బాధితులకు ఆర్థిక సహాయ కొరకు సంబంధిత పత్రాలను వెంటనే ఎలాంటి జాప్యం లేకుండా కలెక్టర్ కార్యాలయానికి చేర్చాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిటిసి అదనపు ఎస్పీ మురళీధర్,జిల్లా డీస్పీ అధికారులు,ఇన్స్ పెక్టర్,సర్కిల్ ఇన్స్ పెక్టర్,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## బాబగూడలో బిజెపి కార్నర్ మీటింగ్



బాబగూడ గ్రామంలో బిజెపి కార్నర్ మీటింగ్‌లో పాల్గొన్న పార్టీ నాయకుల దృశ్యం

**శామీర్‌పేట, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త** బాబగూడ గ్రామంలో బిజెపి కార్నర్ మీటింగ్‌ను బిజెపి నాయకులు నిర్వహించారు. శామీర్‌పేట మండలంలోని బాబగూడ గ్రామంలో 139బూత్‌లో బిజెపి కార్నర్ మీటింగ్‌ను నిర్వహించారు. ప్రజా గోస, బిజెపి భరోసా కార్యక్రమంలో భాగంగ బిజెపి కార్నర్ మీటింగ్‌లను పార్టీ నిర్వహిస్తుందని పార్టీ నాయకులు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ తీరును పార్టీ నాయకులు ఎండగట్టారు. కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్రమోదీ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు గురించి బిజెపి నాయకులు కార్యకర్తలకు వివరించారు. కాలనీలో బిజెపి నాయకులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి దళితమోర్చ అధ్యక్షులు కరుణాకర్, శామీర్‌పేట మండల బిజెపి అధ్యక్షులు కైర యాదగిరి, జిల్లా నాయకులు ఎం.అశోక్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కీసరి నర్సింగ్‌రావు, బిజెవైఎం జిల్లా నాయకులు జిమ్ శివ, గ్రామ బూత్‌ల అధ్యక్షులు శ్రీనివాస్, మహేందర్, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కంటివెలుగుతో నేత్ర సమస్యలు దూరం



ఇడబ్ల్యుఎస్‌కాలనీలో కంటివెలుగు శిభిరాన్ని పరిశీలిస్తున్న చైర్‌పర్సన్ పావనిజంగయ్యయాదవ్, వైస్‌చైర్మన్ మాధవరెడ్డి

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ 9వ వార్డులోని ఇడబ్ల్యుఎస్‌కాలనీలో గురువారం రెండో విడత కంటివెలుగు కార్యక్రమాన్ని చేపట్టారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, కమీషనర్ పి.వేమనరెడ్డి, వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డిలు కంటివెలుగు శిభిరాన్ని పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కంటివెలుగుతో కంటి పరీక్షలు చేసి సమస్య ఉంటే చుక్కల మందులు, కళ్లజోళ్లను అందజేస్తారని తెలిపారు. కంటివెలుగు కార్యక్రమంలో 18 సంవత్సరాలకు పైబడిన వారు నేత్ర పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రజలకు దృష్టిలోపాలను లేకుండా ఉండేందుకు ప్రభుత్వం కంటివెలుగు నిర్వహిస్తుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ బర్ల శశికళ దేవేందర్, సీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ సభ్యురాలు అబ్బగోని మీనా ఆనంద్‌గౌడ్, వైద్యురాలు మౌనిక, ఎఎన్‌ఎంలు రాజేశ్వరీ, విమల, శిరీష, మున్సిపల్ వర్క్ ఇన్‌స్పెక్ట_ర్ రాకేశ్, ఇడబ్ల్యుఎస్‌కాలనీ అధ్యక్షులు కేశవపట్నం అంజనేయులు, బండారు రాందాస్, అబ్బగోని నందగోపాల్‌గౌడ్, శ్రావణిరెడ్డి, నజీర్, ప్రభాకర్, అంకం సురేశ్‌యాదవ్, వీరేశ్‌కుమార్, లక్ష్మయ్య, ఎండి.సిరాజ్ పాల్గొన్నారు.

### ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా బహిష్కరించటం సరికాదు

**..కాంగ్రెస్ అధిష్టానం దృష్టికి తీసుకువెళ్తా : సంతోష్‌రెడ్డి**

**శామీర్‌పేట, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త** ఎలాంటి నోటీసులు ఇవ్వకుండ కాంగ్రెస్ పార్టీ నుంచి బహిష్కరించటం సరికాదని, దీనిని ఖండిస్తున్నట్లు, తాను అసలైన కాంగ్రెస్ కార్యకర్తను అని ఈ విషయంపై కాంగ్రెస్ పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకవెళ్లటం జరుగుతుందని కొల్తూర్ గ్రామ పార్టీ నాయకులు పి.సంతోష్‌రెడ్డి స్పష్టం చేశారు. గురువారం వార్తలో పార్టీ నుంచి బహిష్కరిస్తూ కొల్తూర్ గ్రామ కాంగ్రెస్ కమిటీ తీర్మాణం..పార్టీకి వ్యతిరేకంగ పనిచేస్తున్నారన్న ఆరోపణలతో వేటు..? అనే శీర్షిక వచ్చిన సంగతి తెలిసిందే. దీనికి కొల్తూర్ కాంగ్రెస్ నాయకులు పి.సంతోష్‌రెడ్డి స్పందించారు. కనీసం కొల్తూర్ గ్రామ కాంగ్రెస్ సమావేశం ఉన్నట్లు సమాచారం ఇవ్వకపోవటం, పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్లు ముందుస్తుగా ఎలాంటి నోటీసులు ఇవ్వకుండ ఎలా నిర్ణయం తీసుకుంటారని, తాను అసలైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తను అని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మూడుచింతలపల్లి మండలంలోని కొల్తూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ నుంచి బహిష్కరించటాన్ని తీవ్రంగ వ్యతిరేకిస్తున్నట్లు సంతోష్‌రెడ్డి పేర్కొన్నారు. అయితే కాంగ్రెస్ పార్టీ నుంచి తనను మెడలు పట్టి బయటకు పంపిస్తానని టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి హరివర్దన్‌రెడ్డి పేర్కొనటంపై తాను కాంగ్రెస్ పార్టీ అధి ష్టానం దృష్టికి తీసుకవెళతానని అన్నారు. తాను ఓటు హక్కు వచ్చిన నాటి నుంచి కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నానని, తాను ఇతరుల మాదిరిగ పార్టీలు మాం`లేదని ఆయన అన్నారు. పార్టీలో జరుగుతున్నది ఉన్నది ఉన్నట్లుగా మాట్లాడితే పార్టీ నుంచి బహిష్కరిస్తారా అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నియమనిబద్దతకు కట్టుబడి ఉంటానని, పార్టీ కార్యకర్తల సమావేశం పెట్టకుంట ఏకపక్ష పద్దతి నిర్ణయాలు తీసుకోవటాన్ని తీవ్రంగ ఖండిస్తున్నట్లు, కాంగ్రెస్‌లోనే కొనసాగుతానని, ఈ విషయంపై పార్టీ అధిష్టానంకు వివరిస్తానని సంతోష్‌రెడ్డి స్పష్టం చేశారు.

## బ్యాంకులకు నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత వ్యవధిలోగా పూర్తి చేయాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ ప్రతీక్ జైన్**




కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ ప్రతీక్ జైన్.



కార్యక్రమానికి హాజరైన బ్యాంకుల అధికారులు

**రంగారెడ్డిజిల్లా ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 23, (ప్రభాతవార్త) :** బ్యాంకులకు నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణిత వ్యవధిలోగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ ప్రతీక్ జైన్ బ్యాంకర్లకు సూచించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతీక్ జైన్ అధ్యక్షతన డీసీసీ / డీఎల్ఆర్‌సీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... రంగారెడ్డి జిల్లా రాష్ట్ర రాజధానికి సమీపాన ఉన్నందున పరిశ్రమలు స్థాపించుటకు ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు ముందుకు వస్తున్నందున వారికి రుణాలు సకాలంలో అందించాలని బ్యాంకర్లకు సూచించారు. రైతులకు బ్యాంకుల ద్వారా అందించే పంట రుణాలు సకాలంలో అందించి వారికి చేయూతను అందించాలని బ్యాంకర్లను ఆదేశించారు. అధికారులకు, బ్యాంకులకు నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణిత వ్యవధిలోగా పూర్తి చేయాలని, ప్రభుత్వ పథకాల అమలులో లబ్ధిదారులకు ఎటువంటి జాప్యం లేకుండా రుణ వితరణ చేయాలని అదనపు కలెక్టర్ అన్నారు. స్వయం సహాయక సంఘాలకు పూర్తి స్థాయిలో లింకేజీ రుణాలు పంపిణీ చేయాలని, సబ్సిడీ రుణాల పంపిణీలో జాప్యం చేయవద్దని సూచించారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖల అధికారులను ఆదేశించారు. వీధి వ్యాపారులకు విరివిగా ముద్ర రుణాలతో పాటు స్టాండ్ ఆఫ్ ఇండియా కింద రుణాలు అందించాలన్నారు. పీఎం స్వానిధి, పీఎంఈజీపీ మరియు ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్‌కి సంబంధించిన అన్ని పథకాలు పూర్తి చేయుటకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్‌రావు, ఆర్‌బీఐ అధికారి, నాబార్డు ఏజీఎం శిబి శర్మ, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి రాజేశ్వర్‌రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ప్రభాకర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గీతరెడ్డి, జిల్లా పశు సంవర్థక శాఖ అధికారి అంజిలప్ప, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి రామేశ్వరి దేవి, జిల్లా అధికారులు, వివిధ బ్యాంకులు ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్పీపై హోంమంత్రికి ఫిర్యాదు చేసిన మున్సిపల్ చైర్మన్



రాష్ట్ర హోంమంత్రి మహమూద్ అలీకి ఫిర్యాదు చేస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ తదితరులు

**తాండూర్,ఫిబ్రవరి 23ప్రభాతవార్త** వికారాబాద్ జిల్లా తాండూర్ డీఎస్పీపై చర్యలు తీసుకోవాలని తాండూరు మున్సిపల్ చైర్ పర్సన్ తాటికొండ స్వప్న ఫిర్యాదు చేశారు.గురువారం హైద్రాబాద్‌లో హోం మంత్రి మహమూద్ అలీని చైర్ పర్సన్ స్వప్న స్ధానిక నేతలతో కలిసి స్వయంగా ఫిర్యాదును అందజేశారు.ఈనెల 19న ఛత్రపతి శివాజీ జయంతి సందర్బంగా నిర్వహించిన శోభాయాత్ర అనంతరం పట్టణంలోని శివాజీ చౌరస్తాలో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో గందరగోళ పరిస్ధితి ఏర్పడింది.ఈ క్రమంలో డీఎస్పీ మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతుండగా మైకు లాక్కొని అభ్యంతరం వ్యక్తం చేశారు.వెంటనే చైర్ పర్సన్ స్వప్న డీఎస్పీకి,పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.దీంతో పోలీసులు తమ విధులకు అటంకం కలిగించారనే అభియోగాలతో చైర్ పర్సన్ స్వప్నతో పాటు కౌన్సిలర్ రాము,మరికొందరిపై కేసు నమోదు చేశారు.ఈ పరిణామాల నేపథ్యంలో చైర్ పర్సన్ గురువారం రాష్ట్ర హోంమంత్రి మహమూద్ అలీని కలిసి ఫిర్యాదు చేశారు.సమావేశంలో తనను అవమాన పరరుచడమే కాకుండా తనపై అక్రమ కేసు పెట్టారని ఫిర్యాదులో పేర్కొన్నారు.సమావేశం వేదికపై నుంచి బలవంతంగా కిందకు దించారని వివరించారు.ఇందుకుగాను తాండూరు డీఎస్పీపై చర్యలు తీసుకోవాలని కోరారు.ఇందుకు హోం మంత్రి డీఎస్పీపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని తెలిపినట్లు చైర పర్సన్ స్వప్న ఒ ప్రకటనలో తెలిపారు.మరోవైపు డీఎస్పీపై హోం మంత్రితో పాటు డీజీపీ,ఇంటలిజెన్స్ ఐజీలకు ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు.హోంమంత్రిని కలిసిన వారిలో తాండూర్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శోభారాణీ,కౌన్సిలర్‌లు నీరజ,మణపురం రాము,బోయ రవిరాజు,బీఆర్ఎస్ మాజీ పట్టణ అద్యక్షులు అబ్దుల్ రవూఫ్,హిందు ఉత్సవ కమిటి కార్యదర్శి పట్లోళ్ళ నర్సిములు,నాయకులు మసూద్,పరిమల్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయం ముందు మర్రిచెట్టు దగ్ధం

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** శతాబ్దాల కాలంనాటి మర్రిచెట్టు దగ్దమైన సంఘటన ఘట్‌కేసర్ మండలంలో చోటుచేసుకుంది. ఘట్‌కేసర్ మున్సిపల్ పడమటిసాయిగూడ సమీపంలో సర్వేనంబర్ 16 లోని అంజనేయస్వామి దేవాలయ ఆవరణలో వందల సంవత్సరాల నాటి పెద్ద వటవృక్షం ఉంది. బుధవారం రాత్రి చెట్టుకు మంటలు అంటుకోవడంతో స్థానికులు గమనించి నీరు పోసి మంటలను ఆర్పేందుకు యత్నించారు. గురువారం ఉదయం వదరకు మర్రిచెట్టు పూర్తిగా మంటలతో పొగ అలుముకుంది. ఫైర్‌కు సమాచారం ఇవ్వడంతో అగ్నిమాపక సిబ్బంది చేరుకొని మంటలు అర్పే ప్రయత్నిం చేసినప్పటికి అప్పటికే అంతా దగ్దం అయ్యింది. విషయం తెలుసుకున్న ఘట్‌కేసర్ సీఐ అశోక్‌రెడ్డి సిబ్బందితో చేరుకొని చెట్టును పరిశీలించి ఘటనా వివరాలను తెలుసుకున్నారు. వందల సంవత్సరాల నాట భారీ మర్రిచెట్టు దగ్దం కావడంపై స్థానికంగా పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రమాదవశాత్తు జరిగిందా లేక కావాలని ఎవరైనా నిప్పుఅంటిచా అనే కోణంలో పోలీసులు విచారణ జరిపారు. గతంలో సర్వేనంబర్ 16 లోని 20 గుంటల భూమిని పట్టాదారులు అంజనేయస్వామి దేవాలయానికి కేటాయించారు. ఈస్థలంలోనే మర్రిచెట్టు ఉండగా కాలిపోవడంపై పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



పడమటిసాయిగూడలోని అంజనేయస్వామి దేవాలయ ఆవరణలోని మర్రిచెట్టు దగ్దమైన దృశ్యం



గాయపడిన జాతీయ పక్షిని అధికారికి అప్పగిస్తున్న యువకులు

## కుక్కల దాడిలో నెమలికి గాయాలు

**పుల్కల్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** కుక్కల దాడి మనుషులపైనే కాదు పక్షులను వదలడం లేదు. కుక్కల దాడిలో చిన్నారులు మృత్యువాద పడుతున్న విషయం పాఠకులకు విధితమే. జాతయ పక్షి కుక్కల దాడిలో గాయాలకు గురైన సంఘటన మండల పరిధిలోని ముదిమాణిక్యం గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. జాతీయ పక్షి నెమలిని కుక్కలు కాటేయంతో నెమలి గాయాలకు గురికావడంతో ఎరిగే స్థితి లేక అక్కడే కుప్పకూలిపోయింది. విషయాన్ని గమనించిన గ్రామానికి చెందిన ఇందూరి మోహన్, ఫలిప్ చిన్న, యాసీన్ ఖాజా, హర్షద్, వీరారెడ్డి, శేఖర్‌లు విషయాన్ని అటవీ శాఖ అధికారికి ఫోన్ ద్వార సమాచారం అందించేందుకు యత్నించినా ఫలితం లేకపోవడంతో యువకులు పక్షితో పోలీసు ఠాణాకు చేరుకుని పోలీసు అధికారికి పక్షిని అందచేశారు.

## కంటి వెలుగు శిబిరాలు షురూ



కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ వీరమణి

**చౌటకూరు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన చౌటకూరు గ్రామంలో గురువారం కంటి వెలుగు శిబిరాన్ని గ్రామ సర్పంచ్ వీరమణి మొగులయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి వ్యక్తి శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామాల్లో నిర్వహించే శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ కష్టయ్య సూచించారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు సరిత భూపాల్‌రెడ్డి, పంచాయితీ వార్డు సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

### మల్లి గ్రామంలో...



కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ మారుతి యాదవ్

**న్యాల్‌కల్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** మండలంలోని మల్లి గ్రామంలో గురువారం కంటి వెలుగు రెండవ విడత శిబిరాన్ని గ్రామ సర్పంచ్, మండల సర్పంచుల ఉపాధ్యక్షులు మారుతి యాదవ్ ప్రారంభించారు. గ్రామంలోని ప్రతి వ్యక్తి తమ కండ్లను పరీక్షించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు శివానంద శ్రీపతి, ఉప సర్పంచ్ బేగం బీ, వార్డు సభ్యులు సిద్దారెడ్డి, విఠల్, పెంటమ్మ, రంగమ్మ, ఆత్మ కమిటి డైరెక్టర్ రాజు, శిబిరం మెడికల్ అధికారి, సిబ్బంది, అంగన్‌వాడి, ఆశావర్కర్లు డాక్టర్ నర్సింహా, మొగులయ్య, మార్త, ప్రదీప్, గోపిరాజ్, ముస్తఫా, సరళ, శశికళ, సుజాత, జగదేవి, లక్ష్మి, శివలీల, అనూష, సుకుమారి, వసంత, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధి పనులను పరిశీలించిన ఎంపిడిఓ



ఉపాధి పనులను పరిశీలిస్తున్న ఎంపిడిఓ వెంకట్‌రెడ్డి

**న్యాల్‌కల్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** జాతీయ గ్రామీణ ఉపాధి హామి పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ వెంకట్‌రెడ్డి సూచించారు. గురువారం మండలంలోని మెటల్‌కుంట, బసంత్‌పూర్ గ్రామాల్ల కొనసాగుతున్న ఉపాధి హామి పనులు వెంకట్‌రెడ్డి ఆకస్మికంగా పరిశీలించారు. కూలీలు చేస్తున్న పనులను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. గ్రామాల్లో ఉపాధి హామి పనులు చేపడితే గ్రామానికి కలిగే ప్రయోజనాలపై వివరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, మండల సర్పంచుల ఫోరం ప్రధాన కార్యదర్శి పీటర్ రాజు, ఫీల్డ్ అసిస్టెంట్లు, కూలీలు పాల్గొన్నారు.

## విశ్రాంతి ఉద్యోగుల భవన నిర్మాణానికి భూమిపూజ

**గజ్వేల్, ఫిబ్రవరి 23 (ప్రభాతవార్త):**

గజ్వేల్ పట్టణంలోని విశ్రాంతి ఉద్యోగుల భవన నిర్మాణానికి గురువారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన హయాంలో విశ్రాంత ఉద్యోగుల భవన నిర్మాణంకు సహకరించిన సిఎం కెసిఆర్, మంత్రి హరీష్ రావు, ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు. రవీందర్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

## సొంత నిధులతో వాటర్ ట్యాంకులు నిర్మాణం

**నారాయణఖేడ్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** నేటి సమాజంలో తమ గురించి తాము ఆలోచించుకుంటారు కాని వేరే వారి గురించి ఎవరు పట్టించుకోరు. నారాయణఖేడ్ మండల పరిధిలోని మాద్వార్ తండాకు రెండు నెలల క్రితం హైదరాబాద్‌లోని కేశవరెడ్డి మెమోరియల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలకు చెందిన విద్యార్థులు స్ట్రీట్ క్రాస్ అనే పేరుతో ఎన్.జి.లో భాగమైన కొందరు మాధ్వార్ తండాకు వచ్చి తండాలో సమస్యల గురించి తెలుసుకున్నారు. తండాలో అన్ని సౌకర్యాలు ఉన్న నీటిని నిల్వ చేసే వాటర్ ట్యాంకులు లేవని గుర్తించా రు. దీంతో వారు తండా వాసులకు ఎలాగైన సరే నీటి ట్యాంకులు నిర్మించాలని నిర్ణయించుకున్నారు. విద్యార్థులు వారి వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి వాటర్ నీటి ట్యాంకులకు అయ్యే ఖర్చును పొగు చేసుకుని సొంత నిధులతో నిర్మించారు. కాగా నూతనంగా నిర్మించిన వాటర్ ట్యాంకులను మెమోరియల్ ట్రస్టున విద్యార్థులు గురువారం సర్పంచ్ రాజునాయక్, తండా వాసులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా తండా వాసులు మెమోరియల్ విద్యార్థులకు తమ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేశవరెడ్డి ట్రస్టు విద్యార్థుల్మ రాజు, బాలజీ, తండా వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో రైతుల ఫిర్యాదు

## గ్రామంలో ఆర్ఐ గ్రామస్థులతో పంచనామా

**సంగారెడ్డి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** మండలంలోని మాయికోడ్ గ్రామంలోని రేవప్పయ్య ఆలయ స్థలం, భూమి వివాదంలో ఉన్నట్లు గ్రామ రైతులు ప్రజావాణిలో ఫిర్యాదు చేయడంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రెవిన్యూ అధికారులు స్పందించారు. గురువారం గ్రామంలో తహసీల్దార్ ఆదేశాల మేరకు ఆర్ఐ తాజోద్దీన్ గ్రామస్థులతో సమావేశమై పంచనామా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఐ తాజోద్దీన్ మాట్లాడుతూ గ్రామంలో పురాతనమైన రేవప్పయ్యయ ఆలయం గ్రామ కంఠంలో ఉందని, ఆలయానికి వెళ్లేందుకు పురాతన కాలం నుంచి దారి ఉందని, రోడ్డు మార్గం సక్రమంగా లేకపోవడంతో రైతు రాములు అనుమతితో గ్రామస్థులు ఆలయానికి వెళ్లేందుకు మోరం వేసి దారిని ఏర్పాటు చేసుకున్నట్లు గ్రామస్థులు వివరించారన్నారు. పంచనామా నివేదికను తహసీల్దార్‌కు అందచేయనున్నట్లు ఆర్ఐ తాజోద్దీన్ వివరించారు. కార్యక్రమంలో గ్రామస్థులు సుధాకర్, చంద్రకాంత్, శేరి సంగన్న, గాండ్ల రాజ్‌కుమార్, ఉమాకాంత్, మల్లికార్జున్, మంత్రి బస్వరాజ్, రేవప వ్వప, నాగేందర్‌రావు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



భూవివాదంపై పంచనామా నిర్వహిస్తున్న రెవెన్యూ అధికారులు



చికిత్సలు చేయించుకుంటున్న ప్రజలు

## ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం విజయవంతం

**జహీరాబాద్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** పట్టణంలోని మెథడిస్ట్ సెంట్రల్ చర్చి ఆవరణలో గురువారం ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. జిబి గార్డెన్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆశ్రయం హ్యాండ్ ఆదఫ్ హోప్ వారి సౌజన్యంతో నిర్వహించిన శిబిరానికి 356 మంది పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో చేరుకుని పరీక్షలు చేయించుకున్నారు. శిబిరానికి చేరుకున్న ప్రజలకు కంటి పరీక్షలు, దంత పరీక్షలు, రక్తపోటు పరీక్షలు, బిపి, షుగర్ పరీక్షలు, ఈసీజీ పరీక్షలు నిర్వహించారు. పరీక్షలు చేయించున్న ప్రజలకు అవసరమైన మందులను, కంటి అద్దాలను ఉచితంగా సరఫరా చేశారు. పట్టణంలో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం నిర్వహించడం పట్ల ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిబి గార్డెన్ మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్షులు వేదదానం, కార్యదర్శి దేవదర్శన్, కోశాధికారి సామేల్, సెంట్రల్ చర్చ్ అధ్యక్షులు, కోశాధికారి వినయ్‌కుమార్, సభ్యులు రతన్‌రాజ్, సంపత్‌మోజస్, ఇజ్రాయిల్, సుందర్‌రాజ్, రాజారావు, డాక్టర్ కేనడి తదితరులు పాల్గొన్నారు.

## 10 ప్రత్యేక తరగతులను పరిశీలించిన ఏపీడి



పాఠశాల రికార్డులను పరిశీలిస్తున్న ఏపీడి భీమయ్య

**పాపన్నపేట, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన పాపన్నపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యను అందుకుంటున్న 10వ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను మండల ప్రత్యేక అధికారి, అసిస్టెంట్ ప్రాజెక్ట్ అధికారి భీమయ్య గురువారం పరిశీలించారు. పాఠశాల రికార్డులను పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ప్రత్యేక తరగతులకు సంబంధించి పలు విషయాలపై ఆరా తీశారు. విద్యార్థులకు అంచేదేస్తున్న మధ్యాహ్న భోజనంపై విద్యార్థులను పలు విషయాలను అడిగితెలుసుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాచారంలో విద్యార్థుల స్వయం పాలన



స్వయం పాలన జరుపుకుంటున్న విద్యార్థుల దృశ్యం

**పాపన్నపేట, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** మండలంలోని బాచారం గ్రామంలోని యుపిఎస్ పాఠశాలలో విద్యార్థులు గురువారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. జిల్లా కలెక్టర్‌గా జనార్ధన్, డీఈఓగా నాగరాజు, ఎంఈఓగా మహేందర్, ప్రధానోపాధ్యాయులుగా లావణ్య, ఉపాధ్యాయులుగా స్వాతి, శ్రీదర్, శ్రీకాంత్, సాయి చరణ్‌లు వ్యవహరించారు. ఉపాధ్యాయులైన విద్యార్థుల పనితీరును పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంతోష్‌కుమార్, ఉపాధ్యాయులు స్వప్న, గీత, మమతలు అభినందించారు.

## మేకలకు నట్టల నివారణ మందులు



మేకలకు మందులు వేస్తున్న ఎంపీపీ

**సిర్గాపూర్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** మండలంలోని బొక్కస్‌గామ్ గ్రామంలో గురువారం మేకలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. ఎంపీపీ అధ్యక్షులు మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ వేసవి కాలం కావడంతో మేకలు వడ దేబ్బకు గురి కాకుండా మేకలు ఆరోగ్యంగా ఉండాలని మేకల ఉన్న ప్రతి ఒక్కరు ఇలాంటి ఉపయోగాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ విజయ్‌కుమార్, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

## విగ్రహ ఆవిష్కరణను విజయవంతం చేయాలి

**సదాశివపేట, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:**

సంగారెడ్డిలో ఫిబ్రవరి 26న దొడ్డి కొమురయ్య కురుమ విగ్రహ ఆవిష్కరణ, కురుమ సంఘం భవనం భూమి పూజ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సదాశివపేట కురుమ సంఘం యువత అధ్యక్షులు సంగమేశ్వర్, గొల్లగూడెం సర్పంచ్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మునిగే నవీన్‌కుమార్ అధ్వర్యంలో గొల్లగూడెం గ్రామంలో గురువారం కురుమ సంఘం సభ్యులతో వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లాలోని కురుమ సంఘం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గోపాల్, కిష్టయ్య, మల్లయ్య, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



విగ్రహ ఆవిష్కరణ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం



నస్కల్‌లో బిజెపి కార్నర్ మీటింగ్ దృశ్యం

## నస్కల్ గ్రామంలో బిజెపి కార్నర్ మీటింగ్

**నిజాంపేట, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో గురువారం రోజున బిజెపి కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈసందర్బంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ కేసీఆర్ ఎన్నికల హామీలను విస్మరించారని, ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లు రుణమాఫీ, నిరుద్యోగ భృతి విషయంలో విఫలం అయ్యారని, అదేవిధంగాడా ప్రధానమంత్రి మోడీకి రైతుల పట్ల ఉన్న విధానం, రాష్ట్ర ప్రభుత్వం తాము చేస్తున్నామని చెబుతున్న గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమల్లో కేంద్రం వాటా ఉందని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు చంద్రశేఖర్, ఇంచార్జి నవాత్ రాజేంద్రప్రసాద్, నరేష్, మురళి, శంకర్‌యాదవ్, శ్రీనివాస్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు పథకం దేశానికే ఆదర్శం



కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజమౌళి

**గజ్వేల్, ఫిబ్రవరి 23 (ప్రభాతవార్త):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కంటి వెలుగు పథకం దేశానికే ఆదర్శమని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి పేర్కొన్నారు. గురువారం మున్సిపల్ పరిధిలోని 6వ వార్డులో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ కంటి వెలుగు పథకం ద్వారా కంటి సమస్యలు ఉన్న వారికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి కంటి అద్దాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. పేద వర్గాల సంక్షేమం కోసం సిఎం కెసిఆర్, బిఆర్ఎస్ ప్రభుత్వం సరికొత్త పథకాలను అమలు చేస్తుందన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా సిఎం కెసిఆర్ ఆలోచన చేస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం ఒక మంచి సంకల్పంతో కంటి వెలుగు పథకాన్ని చేపట్టిందని, ఈ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ బబ్బూరి రజితగౌడ్, మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ, గులాం అజీజ్, అయిత సత్యనారాయణ, వార్డు ప్రజలు, మెప్మా సిబ్బంది, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గాడ్గే బాబా జయంతి వేడుకలు



గాడ్గే బాబా చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

**జగదేవ్‌పూర్, ఫిబ్రవరి 23 (ప్రభాతవార్త):**

గాడ్గే బాబా జీవితం దేశానికే స్పూర్తిదాయకమని జగదేవ్‌పూర్ మండల ఎంపిపి మెరుగు బాలేషంగౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు పనగట్ల శ్రీనివాస్‌గౌడ్‌లు అన్నారు. జగదేవ్‌పూర్ మండలకేంద్రంలో గురువారం స్వచ్ఛభారత్ పితామహుడు సంత్ గాడ్గే బాబా జయంతి ఉత్సవాలను చాకలి అయిలమ్మ విగ్రహం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహారాష్ట్రలోని అమరావతి జిల్లాలోని శేన్‌గావ్ అనే కుగ్రామంలో నిరుపేద రజక కుటుంబంలో జన్మించిన సంత్ గాడ్గే బాబా తన జీవితాన్ని దేశ సేవకు అంకితం చేశారని, స్వచ్ఛ భారత్ సృష్టికర్తగా మారి గ్రామాలను పర్యటిస్తూ పరిశుభ్రతకు పాటుపడ్డారని కొనియాడారు. కుల వివక్షతపై పోరాటం చేసి వందలాది పాఠశాలలను నిర్మించి నిరుపేదలకు విద్యాధానం చేసిన మానవతావాది గాడ్గే బాబా అన్నారు. ఈ కార్యక్రమంలో జగదేవ్‌పూర్ మండల రజక సంఘం మండల అధ్యక్షుడు రాచమల్ల ఎల్లేష్, నాచారం ఆలయ డైరెక్టర్ బుద్ద నాగరాజు, వార్డు సభ్యులు బుద్ద చిన్న సత్యం, మండల రజక సంఘం గౌరవ అధ్యక్షుడు అక్కారం నర్సింలు, ఉపాధ్యక్షుడు వి.శ్రీనివాస్, రాచమల్ల యాదగిరి, వెంకటయ్య, కోశాధికారి బాల్‌నర్సయ్య, రజక సంఘం నాయకులు ఎ.కనకయ్య, నర్సింలు, పాండు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఐఏఎస్ వెంకటనర్సింహ్మారెడ్డిని పరార్శించిన మంత్రి హరీష్‌రావు

**జగదేవ్‌పూర్, ఫిబ్రవరి 23 (ప్రభాతవార్త):**

జగదేవ్‌పూర్ మండలకేంద్రానికి చెందిన వెంకటనర్సింహ్మారెడ్డి ఐఏఎస్ మాతృమూర్తి ఇట్టిరెడ్డి జానాబాయ్ ఇటీవల మృతిచెందడంతో విషయం తెలుసుకున్న మంత్రి హరీష్‌రావు ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డితో కలిసి వారి కుటుంబాన్ని పరామర్శించి జానాబాయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వెంకటనర్సింహ్మారెడ్డికి మంత్రి హరీష్‌రావు ధైర్యం చెప్పారు. పరామర్శించిన వారిలో ఎంపిపి బాలేషంగౌడ్, జెడ్‌పిటిసి సుధాకర్‌రెడ్డి, గజ్వేల్ ఏఎంసి వైస్ చైర్మన్ రాచమల్ల ఉపేందర్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, ఎంపిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షుడు కారింగుల కిరణ్‌గౌడ్, స్థానిక సర్పంచ్ లక్ష్మిశ్రీనివాస్‌రెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పనగట్ల శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచ్ బుద్ద జ్యోతి మహేందర్, జిల్లా బిఆర్ఎస్ నాయకులు ఆలేటి సంతోష్‌రెడ్డి, ఉపసర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు, స్థానిక ఉపసర్పంచ్ బింగి మల్లేశం, కొండపోచమ్మ ఆలయ డైరెక్టర్ కుమ్మరి కనకయ్య తదితరులు పాల్గొన్నారు.



వెంకటనర్సింహ్మారెడ్డిని పరామర్శిస్తున్న హరీష్‌రావు



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న వనితారెడ్డి

## ప్రజలక్షేమం కోసం మంత్రి, ఎంపి నిరంతరం కృషి

**- అధికారం కోసం బిజెపి మాయమాటలు**

**మున్సిపల్ చైర్ పర్సన్ వనితభూంరెడ్డి**

**దుబ్బాక, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** ప్రజల క్షేమం కోసం నిరంతరం అలుపెరగకుండా పనిచేసేది మంత్రి హరీష్ రావు, మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి అని దుబ్బాక మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనితభూంరెడ్డి అన్నారు. గురువారం దుబ్బాక పట్టణంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట చైర్ పర్సన్ వనితారెడ్డి, వార్డు కౌన్సిలర్లతో కలసి విలేకర్ల సమావేశం నిర్వహించి మాట్లాడారు. మంత్రి హరీష్ రావు సహారంతో ఎంపి ప్రభాకర్ రెడ్డి దుబ్బాకను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తుంటే అభివృద్ధిని చూసి ఎమ్మెల్యే రఘునందన్ రావు మతి భ్రమించిందని ఆరోపించారు. రాజకీయ అధికారం కోసం ప్రజలకు మాయమాటలు చెప్పేది బిజెపి పార్టీ ఎమ్మెల్యే రఘునంధన్ రావు అన్నారు. ఎమ్మెల్యే పూటకో మాట చెప్పుకుంటు దుబ్బాకలో రాజకీయం చేస్తున్నారన్నారు. దివంగత ఎమ్మెల్యే రామలింగా రెడ్డి ఉన్నప్పుడే దుబ్బాకలో రెండు పడకల గదులు, 100 పడకల ఆసుపత్రి వంటి నిర్మాణ పనులు జరిగాయని ప్రారంభ సమయానికి రామలింగారెడ్డి ఆకాల మరణం చెందడం జరిగిందన్నారు. మంత్రి, ఎంపి కృషితో రెండు పడకల ఇండ్లను, 100 పడకల ఆసుపత్రి, నూతన బస్టాండ్ వంటి అభివృద్ధి పనులను ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. ఎంపి ప్రభాకర్ రెడ్డి దుబ్బాకని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తుంటే అభివృద్దిని చూసి ఓర్వలేకనే కుట్రపూరిత రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే గెలిచినప్పటి నుండి నేటికి కేంద్రం నుండి ఒక్క రూపాయి తీసుకువచ్చి దుబ్బాక అభివృద్ధికి ఖర్చు పెట్టింది లేదు కాని మాటలు మాత్రం కోటలు దాటుతున్నాయని విమర్శించారు. అబద్దల హామీలతో ఎమ్మెల్యేగా గెలిచారని, గద్దెదించడానికి రోజులు దగ్గర పడ్డాయన్నారు. వచ్చే ఎన్నికల్లో దుబ్బాకలో బిఆర్ఎస్ పార్టీ జెండాను ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైస్ ఛైర్ పర్సన్ అధికం సుగుణబాలకిషన్‌గౌడ్, కౌన్సిలర్లు దేవుని లలిత, కురపాటి బంగారయ్య, ఆస యాదగిరి, ఆస స్వామి, దుబ్బాక బాలకిషన్ గౌడ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రొట్టె రాజమౌళి పంతులు, పల్లె రామ స్వామి, నంద్యాల శ్రీకాంత్, గన్నె భూంరెడ్డి, దొమ్మట భూపాల్, గోనెపల్లి సంజీవరెడ్డి, పడాల నరేష్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌పార్టీ నాయకుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**సంగారెడ్డి, ఫిబ్రవరి 23,ప్రభాతవార్త:**

హత్నూర గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు, హత్నూర మాజీ సర్పంచ్ భర్త మహంకాళీ నాగేష్ కుటుంబాన్ని గురువారం నర్సాపూర్ శాసన సభ్యులు సి.హెచ్.మదన్‌రెడ్డి పరామర్శించారు. మహంకాళీ నాగేస్ కుమారుడు రోడ్డు ప్రమాదంలో గామపడి చికిత్స పొందుతూ ఇటీవల మృతి చెందాడు. ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, బాధిత కుటుంబాన్ని పరమర్శించి వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే మదన్‌రెడ్డి తో పాటు, ఎంపిపి నర్సింలు, మండల మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ వీరస్వామీగౌడ్, బిఆర్ఎస్ నాయకులు ఆకుల కిష్టయ్య, ఆశయ్య, నర్సింహ్మారెడ్డి, కిషోర్, నవీన్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

## హరితహారం నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన అధికారులకు షోకాజ్ నోటీసులు



ఎండిపోయిన మొక్కలను పరిశీలిస్తున్న కలెక్టర్ శరత్

**సంగారెడ్డి బ్యూరో, ఫిబ్రవరి 23,ప్రభాతవార్త:**

ఝరాసంఘం మండలం మాచనూర్ గ్రామపంచాయతీ కార్యాదర్శిని సస్పెండ్‌చేసి, ఫీల్డ్‌అసిస్టెంట్‌ను టర్మినేట్ చేసినట్లు జిల్లా కలెక్టర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఝరాసంగం మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ ఎ.శరత్ దారిలో మాచనూర్ గ్రామంలో ఎమెన్యూ ప్లాంటేషన్‌ను పరిశీలించారు. ప్లాంటేషన్ నిర్వాహణ సక్రమంగా లేకపోవడంతో మొక్కలు ఎండిపోయి, మొక్క లకు నీళ్ళు పట్టకుండా వేర్లు పైకితెలి ఉండటం, మొక్కలు పడిపోయి ఉండటం మొక్కకు సపోర్ట్‌గా పెట్టిన కర్రలు విరిగిపోయి ఉండటాన్ని చూసిన కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఎంతో ఉన్నత ఆశయంతో హరితహారం చేపడితే డబ్బులన్ని వృదా చేస్తూ ప్రభుత్వ ఆశయానికి గండి కొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందుకు బాద్యలైన ఎంపిడిఓకు షోకాజ్ నోటీస్, ఎంపిఓకు చార్జ్‌మెమూ జారీ చేసినట్లు ప్రకటనలో కలెక్టర్ తెలిపారు.

## ఘనంగా దత్తాత్రేయ ఆలయ వార్షికోత్సవం

**సదాశివపేట, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:**

దత్తాత్రేయుని కృపతో సల్లంగా ఉండాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు తాజా మాజీ కౌన్సిలర్ ఓదెల మాణిక్‌రావు అన్నారు. గురువారం దత్తాత్రే మూడవ వార్షికోత్సవ ఉత్సవాలు ఆలయ కమిటి పెద్దలు చిదానందం అధ్వర్యంలో దత్తాత్రేయ స్వామి వారికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 8గంటలకు సామూహిక కలశాల ఊరేగింపు నిర్వహించారు. 10గంటలకు గీతా పారాయణం అనంతరం పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు అన్నప్రసాద వితరణ, సాయంత్రం 7గంటలకు స్వామి వారి ఉత్సవ విగ్రహంతో పల్లకి సేవ డప్పు వాయిద్యాలు, భజన కార్యక్రమం ద్వారా పురవీధుల మీదుగా దత్తాత్రేయుని నామస్మరణ చేసుకుంటూ ఊరేగింపు నిర్వహించారు. ధార్మిక కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు లక్ష్మయ్య, ప్రభు, చంద్రశేఖర్, విజయ్‌కుమార్, మనోహర్, శ్రీనివాస్, సుదర్శన్‌రెడ్డి, స్వామి, భక్త బృందం పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ డిమాండ్

**నర్సాపూర్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** విద్యార్థులు కూర్చొని చదువుకునేందుకు ఒక సంస్థ నుండి ప్రభుత్వ పాఠశాలకు బేంచీలు వస్తే ఆబెంచీలను తీసుకొచ్చే పనులు విద్యార్థులతో ఉపాధ్యాయులు చేయిస్తున్నారని ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు బైల్‌పాటి శ్రీకాంత్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సాపూర్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 1వ తరగతి నుండి 5వ తరగతి విద్యార్థులు చదువుతున్నారు. ఈమేరకు ఒక సంస్థ నుండి ఈ పాఠశాలకు విద్యార్థులు కూర్చొని చదువుకునేందుకు బేంచీలు రాగా అక్కడే చదువుకుంటునక్న విద్యార్థులతో బయిటి నుండి వచ్చిన బేంచీలను క్లాస్ రూమ్ లోకి తీసుకు వచ్చేందుకు పనులు చేయిస్తున్నారు. పాద్యాయులు విద్యా ర్థులు పాఠాలు చెప్పేది పోయి విద్యార్థులచే పనులు చేయిస్తున్నారని వారు ఆరోపించారు. విద్యార్థులచే పనులు చేయించడం ఎంత వరకు సమంజసమని వారు ప్రశ్నించారు.

## రైతులు అధిక దిగుబడి పొందాలి



వర్మి కంపోస్ట్ తయారీపై రైతులకు అవగాహన కల్పిస్తున్న డాక్టర్

**షాబాద్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :**
రైతులు వర్మి కంపోస్టును స్వతహాగా తయారు చేసుకుని, పంటలో అధిక దిగుబడి సాధించాలని రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ నరేందర్‌రెడ్డి తెలిపారు. గురువారం షాబాద్ మండల పరిధిలోని తాళ్లపల్లి, ముద్దెంగూడ గ్రామాల రైతులకు రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల క్షేత్రంలో వర్మి కంపోస్ట్ తయారీ విధానంలో శిక్షణను ఇచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఐసీఎఆర్ షెడ్యూల్ కులాల ఉప ప్రణాళిక 22-23 సంవత్సరం కింద మంజూరైన నిధులతో వర్మి కంపోస్ట్ తయారీపై ఈ అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అధిక దిగుబడులు పొందడానికి రైతులు విచక్షణ రహితంగా రసాయన ఎరువులు వాడడం వలన పంటలు పండించే భూములు నిర్జీవంగా మారుతాయన్నారు. వర్మి కంపోస్ట్ తయారీ చేసుకోవడం చాలా సులభం అన్నారు. చిన్న చిన్న మెలుకువలు పాటిస్తే మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉన్న నాణ్యమైన వర్మీ కంపోస్ట్‌ను తయారు చేసుకోవచ్చున్నారు. వాన పాములతో సులభంగా సేంద్రీయ ఎరువులను తయారు చేసుకుని పంటలకు వాడుకుంటూ అధిక దిగుబడిని సాధించవచ్చునన్నారు. ఈకార్యక్రమంలో సహాయ ప్రొపెసర్ సతీష్,ఎస్టీఎసీ ఇంచార్జీ డాక్టర్ ఈశ్వరి, డాక్టర్ మాధవి, మండల వ్యవసాయాధికారి వెంకటేశం, రైతులు తదితరులు ఉన్నారు.

## సాగునీటి ప్రాజెక్టు పనులు పూర్తి చేయండి
### ముకుంద నాగేశ్వరరావు

**పరిగి ఫిబ్రవరి23,ప్రభాతవార్త :** జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల పనులు ప్రారంభించి పూర్తి చేయండి చేతకాకపోతే దిగిపోండని ముకుంద నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.గురువారం ముకుంద నాగేశ్వరరావు మాట్లాడుతూ...తొమ్మిది ఏళ్ల తెలంగాణ రాష్ట్రంలో ప్రాజెక్ట పనులే ప్రారంభించని ప్రభుత్వం రంగారెడ్డి జిల్లాలకు త్వరలో పాలమూరు నీళ్ల ఇస్తాం,కోర్టు కేసులు వల్లే ఇన్నాళ్లు ఆలస్యం అంటూ మంత్రి కెటిఆర్ చందన్‌వెల్లిలో కార్యక్రమంలో చేసిన వ్యాఖ్యలు చేయడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు.మూడేళ్లలో సుమారు లక్ష కోట్ల రూపాయలతో కాలేశ్వరం ప్రాజెక్టు పూర్తి చేశామని గొప్పగా చెప్పుకుంటున్న ప్రభుత్వం సుమారు 32వేల కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ప్రారంభించిన పాలమూరు ,రంగారెడ్డి ప్రాజెక్టు పనుల విషయంలో అడ్డంకులు వస్తున్నాయని చెప్పాడం,ఇప్పటివరకు పూర్వ రంగారెడ్డి జిల్లాలో పనులు ప్రారంభించకోపోవడం విడ్డూరంగా ఉందని ఆయన పేర్కొన్నారు.ఐదేళ్ల క్రితం పరిగిలో అప్పటి నీటిపారుదల శాఖ మంత్రి హరీష్ రావు ఏడాదిలోపు పరిగికి కృష్ణా నది నీళ్లు తీసుకొచ్చి పరిగి ప్రజల కాళ్లు కడుగుతామని చెప్పి నేటికి నీళ్లు రాలేదని అన్నారు.కావున ప్రభుత్వం ఇప్పటికైనా పూర్వ రంగారెడ్డి జిల్లాలో పాలమూరు రంగారెడ్డి ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుకుల ద్వారా సుమారుగా ఎనిమిది లక్షల ఎకరాలకు నీరిచ్చే పనులు రాబోయే రెండేళ్లలోనైనా పూర్తి చేయాలని లేనిపక్షంలో ప్రజాప్రతినిధులు రాబోయే ఎన్నికలలో ప్రజాగ్రహానికి గురికాక తప్పదు అని ముకుంద నాగేశ్వర రావు అన్నారు.

## కంటి వెలుగు పథకం దేశానికే ఆదర్శం



కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న పార్టీ అధ్యక్షులు కంబల పరమేష్, సర్పంచ్ గూడూరు లక్ష్మీనరసింహారెడ్డి

**కడ్తాల్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం దేశానికే మార్గదర్శకంగా నిలవబోతుందని కడ్తాల్ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కంబాల పరమేష్ అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలో ప్రారంభమైన కంటి వెలుగు శిబిరాన్ని స్థానిక సర్పంచ్ గూడూరు లక్ష్మీనరసింహారెడ్డితో కలిసి పరిశీలించారు. శిబిర వివరాలు డాక్టర్ కిరణ్‌కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. నిన్నటి శిబిరంలో సుమారు 148 మందికి కంటి పరీక్షలు నిర్వహించినట్లు అందులో ప్రతి ఒక్కరికి కళ్లజోడు అందించినట్లు డాక్టర్ తెలిపారని పరమేష్ వివరించారు. అదే విధంగా నేత్ర పరీక్షలలో శస్త్ర చికిత్స అవసరమైన వారికి వెంటనే శస్త్ర చికిత్సలు నిర్వహించే విధంగా ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌ను సంప్రదించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు బాచిరెడ్డి, నరెందర్‌రెడ్డి, నాయకులు ఆసిఫ్ అలీ, సిద్దిగారి దాసు తదితరులు పాల్గొన్నారు.

## ఛలో తాండూర్ ధర్నా కరపత్రం విడుదల



కరపత్రంను విడుదల చేస్తున్న నాయకులు

**బొంరాస్‌పేట్,ఫిబ్రవరి23,ప్రభాతవార్త :**
ఈ నెల 25వ తేదిన తాండూర్ ఆర్‌డిఓ కార్యలయం అవరణలో ధర్నా ప్రజాసంఘాల అధ్వర్యంలో నిర్వహించే ఛలో తాండూర్ కార్యక్రమంను విజవంతం చేయలన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోని తుంకిమెట్ల,కోత్తూర్ గ్రామాలలో ఛలో తాండూర్ కరపత్రంను విడుదల చేయడం జరిగిందన్నారు.యాలాల మండలం దేవనూర్ గ్రామానికి చెందిన యువకుడిపై కొందరు పోలీస్‌స్టేషన్‌లోకి వెళ్ళి దాడిచేయడం జరిగిందన్నారు.ఈ దాడిని ఖండిస్తూ ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ప్రజలు ఈ కార్యక్రమంను విజయవంతం చేయాలని ప్రజాసంఘాల నాయకులు కోరారు. కార్యక్రమంలో జిల్లా కెవిపిఎస్, ఎల్‌ఎచ్‌పిఎస్ నాయకులు సూర్యనాయక్, లక్ష్మయ్య,చిన్నయ్య, కులహ క్కుల పోరాట సమితి నాయకులు గుణశేఖర్,స్వేరో నాయకులు వెంకట్, చిన్నయ్య,అంజిలయ్య,దీపక్,శ్రీనివాస్,మల్లేష్,లక్ష్మణ్,నర్స య్య,బాలు,కృష్ణయ్య ,సునీల్,తదితరులు పాల్గోన్నారు.

## బాధితుడికి ఆర్థిక సహాయం అందజేసిన సర్పంచ్

**పూడూరు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :**
యాక్సిడెంట్‌కు గురైన తుర్కఎన్కెపల్లి గ్రామవాసి బుర్రగంజి రాంచెంద్రయ్యకు అండగా ఉంటామని సర్పంచ్ జ్యోతి రాజేందర్‌రెడ్డి హామీ ఇంచ్చారు.గతనెల 21వ తేదీన పూడూరు మండలం పరిధిలోని తుర్కఎన్కెపల్లి గేట్ సమీపంలో జరిగిన బైక్ యాక్సిడెంట్‌లో కాలు ఫ్యాక్షర్ అయిన రాంచెంద్రయ్య ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా గురువారం బాదితుడిని పరామర్శించి ఖర్చుల నిమిత్తం రూ.5వేలు ఆర్థికసహాయం అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పరిగి ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి సహకారంతో బాదితుడిని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకునేలా కృషిచేస్తామని వివరించారు.ఈ కార్యక్రమంలో మండల రైతు సమన్వయ సమితి అద్యక్షుడు రాజేందర్‌రెడ్డి,ఉప సర్పంచ్,తదితరులు పాల్గొన్నారు.

# కుక్కల నిధులు బొక్కేస్తున్నారు

**అంబర్‌పేట సంఘటన తరువాత సైతం మారని అధికారుల తీరు**

**నగరంలో ఎక్కడ చూసిన కుక్కలు**

**యేటా పాతిక కోట్ల వరకు నిర్వహణ**

**హైదరాబాద్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త**
హైదరాబాద్ నగర వాసులకు ఎటువైపు నుంచి ఏ రూపంలో మృత్యువు తరుముకొస్తుందో తెలియని పరిస్థితి నెలకొంది. ఇంటి నుంచి బయటకు వెళ్లి ఇంటికి క్షేమంగా వచ్చేది డౌటే. రహదారులపై ప్రయాణం, ఓపెన్‌నాలాలు, డ్రైనేజీ వ్యవస్థ, హోర్డింగ్‌ల విషయంలో అన్ని చోట్ల నిర్లక్ష్యం తాండవిస్తుంది. ఏ విభాగాన్ని పరిశీలించిన నగరంలో అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంది. ఇటీవల అంబర్‌పేటలో నాలుగు సంవత్సరాల ప్రదీప్ మృతి అందరికి హృదయాలను కలిచివేసింది. బయటకు వెళ్లిన చిన్నారిని కుక్కలు దాడి చేసి చంపేసిన హృదయ విదారకర సంఘటన చూస్తే అధికారులపై తీరుపై ఎవరికైనా ఆగ్రహం తెప్పించకమానదు. హైదరాబాద్ నగరాన్ని అలా తీర్చిదిద్దుతాము, ఇలా తీర్చిదిద్దుతామంటూ ప్రకటన చేస్తున్న నాయకులు ఈ సంఘటనపై నోరుమెదపడం లేదు. నగరంలో ఏదైనా సంఘటన జరిగినప్పుడు ఓ నాలుగు రోజులు హడావుడి చేయడం, సమీక్షలు నిర్వహించడం, ఆ తరువాత మరిచిపోవడం బల్దియాకు మామూలే. హల్‌చల్ చేయడం తప్ప చేసేదే ఏమీ ఉండదు.

ఇక నగరంలో కుక్కకాట్లు ప్రతి సంవత్సరం 60 నుంచి 70వేలకు పైగా ఉంటున్నాయి. కుక్కకాట్ల విషయంలో సరైన చర్యలు లేకపోవడం, కుక్కల నియంత్రణ విషయంలో అధికారులు శ్రద్ధ తీసుకోకపోవడంతో జనాలు ఒక్కోక్కసారి రోడ్ల మీదకు రావాలంటే ఆందోళన చెందాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. అధికారుల అవినీతి, సంవత్సరాల తరబడి పాతుకుపోవడం, అన్ని కలిసి ప్రజల పాలిట శాపాలుగా మారుతున్నాయి. కుక్కల నియంత్రణ కోసం జిహెచ్ఎంసి పరిధిలో పెద్ద యంత్రాంగమే ఉంది. కానీ ఈ యంత్రాంగం పనిచేసిన దాఖలాలు కనిపించవు. కుక్కల నియంత్రణకు సంబంధించి ప్రతిసంవత్సరం పాతికకోట్ల రూపాయల మేరక ఖర్చు అవుతుందని లెక్కలు చెప్తున్నాయి. ఉద్యోగుల జీత భత్యాలు మొదలు, కుక్కల నిర్వహణ, వాటికి సంబంధించిన ఆహారం, వాహనాలు, ఇతరాలు అన్ని కలిసి భారీ వ్యయం అవుతున్నాయి. కానీ ఫలితం మాత్రం కనిపించడం లేదు.

డాగ్ స్క్వాడ్‌లు ఎక్కడ?
నగరంలో సర్కిల్‌కు ఒకటి చొప్పున ఉన్న డాగ్ స్క్వాడ్‌లోని రెండు బృందాలు ప్రత్యేకంగా కుక్కలు నియంత్రణ కోసం చర్యలు చేపట్టాల్సిన ఉంది. పకడ్బందీగా చర్యలు చేపట్టేందుకు ఏజెన్సీలను నియామకం చేసింది. కానీ ఏజెన్సీ ప్రతినెల బల్దియా ఖజానా నుంచి డ్రా చేస్తుంది. కానీ కుక్కల నియంత్రణ విషయంలో ఫెయిల్ అయింది. నగరంలో రోజు జరుగుతున్న కుక్కకాట్లను లెక్కలు చూస్తే అధికారుల తీరు స్పష్టంగా తెలిసిపోతుంది. అయితే ఈ ఏజెన్సీలు పలువురు అధికారులకు సంబందించినవే కావడంతో చర్యలు తీసుకోవడంలో వెనకంజు వేస్తున్నారన్న ఆరోరపణలు వెల్లువెత్తుతున్నాయి.
మరోవైపు కుక్కల సంఖ్య పెరగకుండా వీధి కుక్కలను పట్టుకొచ్చి, వాటికి స్టెరిలైజేషన్ ఆపరేషన్ నిర్వహించి తిరిగి వైద్యం అందించిన తరువాత దాన్ని వదిలేయాల్సి ఉంటుంది. కానీ ఒక్కో కుక్కకు రూ.1500 స్టెరిలైజేషన్ కోసం ఖర్చు చేస్తున్నామంటూ అధికారులు లెక్కలు చూపుతున్నారు. గడిచిన కొన్ని సంవత్సరాలుగా ఆపరేషన్లు చేసినప్పటికీ కుక్కల సంఖ్య ఈ విధంగా ఎందుకు పెరుగుతుందో తెలియాల్సి ఉంటుంది. మరోవైపు కుక్కలుకాటే వేసినా, రేబీస్ రాకుండా వ్యాక్సినేషన్ చేయాల్సి ఉంది. కానీ ఈ వ్యాక్సిన్ విషయంలో కూడా అదే పరిస్థితి నెలకొంది.
నగరంలో కుక్కలు స్వైరవిహారం చేసే కుక్కలను యానిమల్ కేర్ సెంటర్‌లకు పంపించాల్సి ఉంటుంది. దీని కోసం ఐదు యానిమల్ కేర్ సెంటర్లను ఏర్పాటు చేశారు. యానిమల్ కేర్ సెంటర్‌లకు తరలించి మొదట వాటిని పరీక్షించాలి. స్టెరిలైజేషన్ ఆపరేషన్ జరిగిందా? లేదా అన్న విషయాన్ని నిర్ధారించుకుని, ఒకవేళ జరగకపోతే వెంటనే స్టెరిలైజేషన్ ఆపరేషన్ నిర్వహించిన తరువాత వాటిని కేర్‌లో సెంటర్‌లో కొద్ది రోజులు ఉంచిన తరువాత వాటిని పంపించాల్సి ఉంటుంది. అయితే వాటికి యానిమల్ కేర్ సెంటర్‌లో ఉన్నప్పుడు మంచి ఆహారాన్ని అందించాల్సి ఉంటుంది. కానీ అధికారులకు కుక్కలు పెట్టే ఆహారంలో సైతం కక్కుర్తి పడుతున్నారు. దీంతో అవి బయటకు వచ్చి చెత్తాచెదారం తింటున్నాయి. ఇలా కుక్కల ఆహారం విషయంలో కక్కుర్తి పడుతున్నారు. మరోవైపు కింది స్థాయి ఉద్యోగుల విషయంలో అదే పరిస్థితి నెలకొంది. ఇలా అడుగడుగునా కుక్కల నిధులను బొక్కేస్తుండడంతో కుక్కల నియంత్రణ కష్టతరంగా మారి, ప్రజల ప్రాణాలపైకి తెస్తుంది. ఈ విషయంలో ఉన్నతస్థాయి అధికారులు కార్యాలయాల్లో సమీక్ష నిర్వహించకుండా క్షేత్రస్థాయిలో పర్యటన చేయాల్సిన అవసరం ఉంది.

## యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలి



క్రీడకారులకు క్రికెట్ కిట్‌ను అందజేస్తున్న పీఏసీఎస్ డైరెక్టర్

**శంకర్‌పల్లి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :**
యువత చెడు మార్గం వీడి క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని పీఏసీఎస్ డైరెక్టర్ కాడిగారి రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. గురువారం మహాలింగాపురం గ్రామానికి చెందిన శివాజీ యూత్ యువకులకు క్రికెట్ కిట్టు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... క్రీడలు మానసిక ఒత్తిడి తగ్గించి శరీరం దృడంగా ఉంచుతాయని, ప్రతి ఒక్క యువకుడు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకుని మంచి మార్గంలో నడవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ యువకులు మర్రి వెంకట్‌రెడ్డి, ఏఎంసీ మాజీ డైరెక్టర్ శ్రీకాంత్, కోమటిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, గండు రవీందర్‌రెడ్డి, మధు, బబ్లు, అనిల్, రవి తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లటం కెసిఆర్ సేవాదళం ప్రధాన లక్ష్యం

**..కెసిఆర్ సేవాదళం రాష్ట్ర కార్యదర్శి ఎండి అఫ్జల్‌ఖాన్**

**..జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగ శశికాంత్‌యాదవ్ నియామకం**



మేడ్చల్ జిల్లా కెసిఆర్ సేవాదళం ఆర్గనైజింగ్ కార్యదర్శిగ బి.శశికాంత్‌యాదవ్‌ను నియమిస్తూ నియామకపత్రాన్ని అందజేసిన రాష్ట్ర కార్యదర్శి ఎండి అఫ్జల్‌ఖాన్,పాల్గొన్న నాయకులు వంగ వెంకట్‌రెడ్డి తదితరులు

**శామీర్‌పేట, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త**
రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకవెళ్లటం కెసిఆర్ సేవాదళం ప్రధాన లక్ష్యమని కెసిఆర్ సేవాదళం రాష్ట్ర కార్యదర్శి ఎండి అఫ్జల్‌ఖాన్ పేర్కొన్నారు. గురువారం శామీర్‌పేట మండలంలోని తుర్కపల్లిలోని సేవ్‌ఆల్‌రీచ్‌ఆల్ అనాథ ఆశ్రమంలో వృద్దులకు,పిల్లలకు కెసిఆర్ సేవాదళం నాయకులు పండ్లు పంపిణీ చేశారు. కెసిఆర్ సేవాదళం మేడ్చల్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా బి.శశికాంత్‌యాదవ్ (శామీర్‌పేట)ను నియమిస్తూ నియామకపత్రాన్ని రాష్ట్ర కార్యదర్శి ఎండి అఫ్జల్‌ఖాన్ అందజేశారు. ఈ సందర్భంగ కెసిఆర్ సేవాదళం రాష్ట్ర కార్యదర్శి ఎండి అఫ్జల్‌ఖాన్ మాట్లాడుతూ సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్న శశికాంత్‌ను గుర్తించి జిల్లా పదవి ఇవ్వటం జరిగిందన్నారు. కెసిఆర్ సేవాదళం విధి విదానాలను పాటిస్తూ సేవాభావంతో కార్యక్రమాలు చేయాలని శశికాంత్‌కు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు మండల బిఆర్ఎస్ నాయకులు వంగ వెంకట్‌రెడ్డి, ఆశ్రమ సిబ్బంది, నందు, నాగయ్య, శ్రీకాంత్, నవీన్, పద్మ,రెడ్డమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## 25న శామీర్‌పేట నల్సార్‌లో స్నాతకోత్సవ కార్యక్రమం

**సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ డివై చంద్రచూడ రాక**

**శామీర్‌పేట, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త**
ఈ నెల 25వ తేదీన శామీర్‌పేటలోని నల్సార్ లా యూనివర్సిటీలో 19వ వార్షిక స్నాతకోత్సవ కార్యక్రమం జరుగుతుందని దీనికి భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ డివై చంద్రచూడ్ విచ్చేస్తున్నట్లు నల్సార్ వైస్‌చాన్స్‌లర్ ప్రొ.శ్రీకృష్ణదేవరావు పేర్కొన్నారు. గురువారం ఈ విషయాన్ని నల్సార్ వారు తెలియజేశారు. నల్సార్ స్నాతకోత్సవ కార్యక్రమం శనివారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు జరుగుతుందన్నారు. దీనికి రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, నల్సార్ చాన్స్‌లర్ జస్టిస్ ఉజ్జల్ భూయాన్, రాష్ట్ర మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, పలువురు న్యాయమూర్తులు, మాజీ న్యాయమూర్తులు పాల్గొననున్నారు. ఈ స్నాతకోత్సవంలో నల్సార్ లా విద్యను వివిధ కోర్సులలో అభ్యసించిన విద్యార్థులకు డిగ్రీ పట్టా సర్టిఫికెట్లను అందజేయనున్నారు. ఈ స్నాతకోత్సవ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొననున్నారు.

## ప్రీతి ఆత్మహత్యాయత్నంపై నిందితులను శిక్షించాలి

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:**
కాకతీయ మెడికల్ కళాశాలలో పీజీ విద్యార్థిని ధారావత్ ప్రీతిని మానసికంగా హింసించి ఆత్మహత్యాయత్నంకు ప్రేరిపించిన ఎంజీఎం డైరెక్టర్, ప్రిన్సిపల్‌లను విధుల నుంచి తొలగించాలని, సీనియర్ విద్యార్థులను కళాశాల నుంచి వెంటనే బహిష్కరించాలని కాంగ్రెస్‌పార్టీ మేడ్చల్ నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు నానావత్ సురేశ్‌నాయక్ డిమాండ్ చేశారు. వరంగల్ ఎంజీఎం మెడికల్ కళాశాలలో జరిగిన సంఘటన చాలా దురదృష్టకరమని గిరిజన లంబాడి సామాజిక వర్గానికి చెందిన ప్రీతి ఎంతో కష్టపడి ఎంబీబీఎస్ డిగ్రీ పూర్తి చేసి పీజీ మొదటి సంవత్సరం చదువుతుందని ప్రొఫెసర్లు, సీనియర్లు ఆమెను మానసికంగా వేధించడంతో ఆత మ్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించిందని పేర్కొన్నారు. బాధితురాలు ప్రీతికి ప్రభుత్వం మెరుగైన చికిత్స అందించి ఆమె ప్రాణాలను కాపాడాలని, ఆమె కుటుంబానికి న్యాయం చేయాలని సురేశ్‌నాయక్ డిమాండ్ చేశారు.

## బైక్ ఢీకొని వృద్ధుడు మృతి

**మొయినాబాద్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :**
ద్విచక్రవాణం ఢీ కొట్టడంతో ఓ వృద్ధుడు అక్కడికక్కడే మృత్తి చెందిన సంఘటన మొయినాబాద్ పోలీస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మండలంలోని ముర్తూజగూడ గ్రామానికి చెందిన కన్నయ్యగారి మల్లయ్య, (70) బుదవారం సాయంత్రం దాదాపు 7:30 నిమిషాల సమయానికి మల్లయ్య, పోలం నుండి ఇంటికి తిరిగి వచ్చే సమయంలో మార్గమధ్యలో అదే గ్రామానికి చెందిన కమ్మరి గోవర్ధన్ (50) తండ్రి నాగయ్య, అనే వ్యక్తి, దారు గుండా రోడ్డు పక్కనుండి వెళ్తున్న మల్లయ్యకు వెనుకనుండి ఫ్యాషన్ ప్రో బైక్‌తో టక్కర్ ఇవ్వగా వారి నాన్న అక్కడికక్కడే మృత్తి చెందాడు, అని మృతుడి కోడుకు మైపాల్ ఇచ్చిన పిర్యాదు మేరకు ఎస్సై లింగనాయక్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఉరివేసుకొని మహిళ బలవన్మరణం

**మొయినాబాద్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :**
ఉరివేసుకొని ఓ మహిళ బలవన్మరణం చెందిన సంఘటన మొయినాబాద్ మండల పోలీస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది, ఎస్ఐ ప్రణేయ్‌తేజ్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.... తోల్కట్ట గ్రామానికి చెందిన కనకమామిడి ఇందిర, భర్త స్వామి (37) సంవత్సరాలు వృత్తి వ్యవసాయం, మృతురాలు కూతురు కనకమామిడి మనీషా (17) ఇచ్చిన పిర్యాదు, గురువారం ఉదయం 9 గంటల సమయంలో ఇంట్లో వంట చేస్తుండగా వాళ్ల అమ్మ అయినటువంటి ఇందిర, కనిపించడం లేదని అనుమానంతో వచ్చి చుట్ట ప్రక్కల వెతికిన తరువాత కనిపించకపోవడంతో, వారి మామయ్య పోలంలో దగ్గరికి వెళ్లి చూడగా అక్కడ ఉన్న మర్రిచెట్టుకు ఉరివేసుకోని చనిపోయిందని తెలిపారు, ఇట్టి విషయం పై వారికి ఏవరి పైనా అనుమానం లేదని, పిర్యాదులో తెలిపారు, ఈ మేరకు ఎస్ఐ ప్రణేయ్‌తేజ్ దర్యాప్తు ప్రారంభించారు,

## రైతులు స్ప్రింక్లర్లను సద్వినియోగం చేసుకోవాలి : సర్పంచ్

**చిన్నకోడూరు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** రైతులు స్ప్రింక్లరు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి ఉపాధ్యక్షులు కీసర పాపయ్య, సర్పంచ్ కాల్వ ఎల్లయ్య అన్నారు. మండల పరిధిలోని మైలారంలో గురువారం 96 మంది రైతులకు స్ప్రింక్లర్ పైపులను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మంత్రి హరీష్‌రావు సహాకారంతో, జడ్పీ చైర్మన్ వేలేటీ రోజాశర్మ కృషితో రైతులకు స్ప్రింక్లర్ పైపులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ నముండ్ల రామచంద్రం, మండల యాదవ సంఘం అధ్యక్షులు కన్నబోయిన రాజుయాదవ్, బిఆర్ఎస్ నాయకులు హనుమయ్య, భాస్కర్,పాల్గొన్నారు.

## దేశానికే ఆదర్శం కంటి వెలుగు : ఆకుల రజిత

**హుస్నాబాద్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** దేశానికే ఆదర్శం కంటి వెలుగు అని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న అన్నారు. బుధవారం పట్టణంలోని 17వ వార్డులో కంటివెలుగు కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పరీక్షలకు వచ్చేవారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. కంటివెలుగు కార్యక్రమం అందరికి అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం అన్ని వార్డులతో పాటు గామాల్లోనూ ఏర్పాటు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుంకె రాజ మల్లయ్య, వైస్ చైర్మన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్ వల్లపు రాజు, మాజీ ఎంపిపి ఆకుల వెంకట్, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

## బెస్ట్ సర్వీస్ సొసైటీ జాతీయ అవార్డుకు ఎంపికైన ఈశ్వర్

**అక్కన్నపేట, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** బహుజన సాహిత్య అకాడమీ బెస్ట్ సర్వీస్ సొసైటీ నేషనల్ అవార్డుకు అక్కన్నపేటకు చెందిన నారదాసు ఈశ్వర్ ఎంపికైనట్లు అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ తెలిపారు. హైదరాబాద్ జాతీయ కార్యలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో రాధాకృష్ణ మాట్లాడుతూ ఈశ్వర్ సిద్దిపేట, కరీంనగర్ జిల్లాలలో గ్రామీణ అభివృద్ధిలో ఉత్తమ సేవలు అందిస్తూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రైతులకు క్షేత్రస్థాయిలో సాగు,సుస్థిరత,రైతు సంఘాల సాధికారతపై చేసిన కృషిని గుర్తించి అవార్డుకు ఎంపికచేయడం జరిగిందన్నారు. ఈనెల 12న ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతిలో నిర్వహించే సౌత్ ఇండియా బహుజన రైటర్స్ 6వ నేషనల్ కాన్ఫిరెన్స్‌లో ఈశ్వర్‌కు అవార్డు అందజేయడం జరుగుతుందన్నారు. కాన్ఫిరెన్స్‌కు హాజరుకావాలని ఆహ్వానపత్రికను అందజేశారు.

## మార్కండేయ మహర్షి ఆలయ నిర్మాణానికి భూమిపూజ

**నర్సాపూర్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో గురువారం శ్రీశివభక్త మార్కండేయ మహర్షి ఆలయ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. రంగంపేట ఆశ్రమ పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామి నిర్ణయించిన శుభముహూర్తంలో గురువారం ఆలయ నిర్మాణానికి భూమిపూజ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు మ్యాకల జయరాములు దంపతులు, ఎంపిటిసీ నాయకులు పాల్గొన్నారు.

## సహకారం అందించి ప్రోత్సహించడమే లక్ష్యం

నాగారం ఫిబ్రవరి23,ప్రభాతవార్త : పరిశోధకులు,వ్యవస్థాపకులు పరిశ్ర మ నిపుణుల మధ్య నెట్‌వర్కింగ్ సహకారాన్ని ప్రోత్సహించడం ,మెరుగు పరచడం లక్ష్యంగా ఆర్‌ఎక్స్ ప్రొపెల్లెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఏసియన్ బయోటెక్నాలజీ అసోసియేషన్స్ (ఎఫ్ఎబిఎ) జీవి కనెక్ట్ నేషనల్ యానిమల్ రిసోర్స్ ఫెసిలిటీ ఫర్ బయోమెడికల్ రీసెర్చ్ ( ఎన్ఎఆర్ఎఫ్‌బిఆర్)తో కలిసి జీనోమ్ వ్యాలీలో ఒక రోజు కార్యక్రమాన్ని హైదరాబాద్‌లో 23న నిర్వహించింది. పరిశ్రమ అకాడెమియా సంయుక్త ప్రయత్నాల ద్వారా లైఫ్‌లైన్స్ ఇన్నోవేషన్‌ను పెంచడానికి సమ్మిళిత పర్యావరణ వ్యవస్థను నిర్మించడం అనే అంశంతో ఆకర్షణీయమైన సెషన్‌లతో జరిగిన ఈ కార్యక్రమంలో ఇందులో ఇండస్ట్రీ అకాడెమియా నుంచి 200మంది ప్రతినిధులు పాల్గొన్నారు. విద్యాసంస్థలు,పరిశ్రమలు,స్టార్టప్‌లకు,శక్తివంతమైన లైఫ్‌లైన్స్ ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్‌ను ప్రోత్సహించడానికి ఫార్మా,బయోఫార్మా రంగాలలో సహకారాన్ని అన్వేషించడానికి ఈ ఈవెంట్ ఒక వేదికను అందించింది. ఈ కార్యక్రమంలో సంస్థలు,విశ్వవిద్యాలయాలు తమ మౌలిక సదుపాయాలు, నైపుణ్యం,సాంకేతికతలను పరిశ్రమకు ప్రదర్శించాయి.

## నిరంకుశ అవినీతి పాలనకు చరమగీతం పాడాలి



**నాగారం ఫిబ్రవరి23,ప్రభాతవార్త :**
ప్రభుత్వ నిరంకుశ అవినీతి పాలనకు చరమగీతం పాడవలసిన సమయం ఆసన్నమైందని నాగారం మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షుడు బుద్ధవరం వేణుగోపాల్ అన్నారు.మున్సిపాలిటీలోని బూత్ 212,213,214లో ప్రజాగోషా బిజెపి స్ట్రీట్ కార్నర్ సమావేశం శక్తి కేంద్రం ఇంచార్జీ రామగోని రాకేష్ గౌడ్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా జిల్లా బిజెవైఎం అధ్యక్షుడు బండారి పవన్ రెడ్డి,4వ.వార్డు కౌన్సిలర్ బుద్ధవరం లక్ష్మీ హాజరైనారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...తెలంగాణలో భారతీయ జనతా పార్టీ బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు బుద్ధవరం వేణుగోపాల్,జిల్లా కార్యవర్గ సభ్యులు నక్క కిషోర్,మాజీ ఎంపిటిసి చంద్రం యాదవ్,మహిళా మోర్చా జిల్లా కార్యదర్శ భువనేశ్వరి ,మున్సిపల్ ప్రదాన కార్యదర్శులు రవీందర్ రెడ్డి, నాగరాజ్ యాదవ్,అక్కల సురేష్,నర్సింహ,సర్వశేఖర్,సుందర్,పాల్గొన్నారు.

## జీవాలకు సకాలంలో నట్టల నివారణ మందులు వేయించాలి: చైర్‌పర్సన్



ఘట్‌కేసర్‌లో గొర్రెలకు నట్టల నివారణమందు వేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్, వైస్‌చైర్మన్ మాధవరెడ్డి, ఆర్‌బిఎస్ సమన్వయకర్త అంజిరెడ్డి

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:**
గొర్రెలు, మేకలకు వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి సకాలంలో చికిత్స చేయించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్‌లో గురువారం గొర్రెలు, మేకలకు ఉచిత నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. జీవాల పెంపకంలో వాటి ఆరోగ్యంపై కాపరులు శ్రద్ధ వహించాలని, పశుసంవర్ధకశాఖ ద్వారా ఇస్తున్న నట్టల నివారణ మందును వేయించాలని ఆమె సూచించారు. రాష్ట్రంలో గొర్రెలు, మేకల సంపదను పెంచేందుకు కాపరులను ప్రోత్సహిస్తుందని, సంవత్సరానికి మూడుసార్లు ఉచితంగా నట్టల నివారణ మందు పంపిణీ చేస్తుందని తెలిపారు. జీవాలలో నట్టల వల్ల ఎదుగుదల లోపిస్తుందని, రోగ నిరోధకశక్తి తగ్గిపోయి మేత సరిగా మేయలేవని, పెంపకం దారులకు నష్టం జరుగుతుందన్నారు. గొర్రెల కాపరులు అందరూ తప్పకుండా జీవాలకు నట్టల నివారణ మందు వేయించాలని ఆమె సూచించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, రైతుబంధుసమితి సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, మండల పశువైద్యాధికారిణి పద్మిని, ఘట్‌కేసర్ జీఎంపిఎస్ అధ్యక్షులు గాజుల వీరేందర్‌యాదవ్, ప్రధానకార్యదర్శి దయ్యాల వెంకటేశ్‌యాదవ్, వెటర్నరీ సిబ్బంది నాగునాయక్, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధితో ఎదగాలి : ఎమ్మెల్యే

**నాగారం ఫిబ్రవరి23,ప్రభాతవార్త :**
యువత స్వయం ఉపాధితో ఎదగాలని ఎమ్మెల్యే రఘునందన్ రావు ,చైర్మన్ చంద్రారెడ్డి అన్నారు.నాగారం మున్సిపాలిటీ పరిధిలోని ఆర్‌ఎల్ నగర్‌లో న్యూ మారుతి మల్టీ బ్రాండ్స్ టైక్స్ షోరూమ్ ప్రారంబోత్సవానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే రఘునందన్ రావు,మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి హాజరైనారు.ఈ శుభ సందర్భంగా వ్యాపారం అంచలంచెలుగా అభివృద్ధి చెందాలని జ్యోతి ప్రజ్వల చేశారు.అనంతరం శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మునిగంటి సురేష్,వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్,నిరుగొండ వెంకటేష్ గౌడ్,రామాంజనేయులు,కొతనత గోపాల్ రెడ్డి, కొండల్ రెడ్డి,నరేష్,మహేందర్ గౌడ్,కృష్ణ గౌడ్,వేముల నరేష్,రమేష్ గౌడ్, నవీన్ గౌడ్,కుమార్ గౌడ్,సుదర్శన్ ,తదితరులు,పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



పోచారం మున్సిపల్ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన చెక్కులను పంపిణీ చేస్తున్న చైర్మన్ బి. కొండల్ రెడ్డి

**ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:**
పోచారం మున్సిపల్‌లోని పలువురు బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన చెక్కులను గురువారం చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమని అన్నారు. బాధిత కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపకారిగా ఉంటుందని అన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ అందుకున్న వారిలో అన్నోజిగూడకు చెందిన గుగూలోత్ రాహుల్‌కు 47 వేల 500 రూపాయలు, నారపల్లికి చెందిన వి. చందుకు 45 వేలు, జి. బౌరమ్మకు 37 వేల 500 రూపాయల చెక్కులను చైర్మన్ బాధిత కుటుంబ సభ్యులకు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎ. సురేశ్, కౌన్సిలర్లు ఎస్. రవీందర్ గౌడ్, మోటుపల్లి పోచమ్మ, సుధాలక్ష్మి, నాయకులు బద్దం జగన్‌మోహన్ రెడ్డి, మోటుపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## భూ బాధితుల సదస్సును విజయవంతం చేయాలి
### -డీబీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిలు

**కొడంగల్,ఫిబ్రవరి 23ప్రభాతవార్త**
భూ బాధితుల సదస్సును జయప్రదం చేయాలని దళిత బహుజన ప్రశామిక యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగం సాయిలు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో భూ బాధితుల సదస్సు పోస్టర్‌ను విడుదల చేసి మాట్లాడారు.ఎస్సీ,ఎస్టీ,బీసీల అసైన్డ్ బోదన లీడ్ క్యాంపు భూములను గుంజుకునే మోసపూరిత విధానాలకు నిరసనగా సకలజనుల కులాలు అన్ని సంఘాలు,అఖిలపక్షం మద్దతుతో శు క్రవారం హైద్రాబాద్ సోమాజిగూడలోని ప్రెస్‌క్లబ్ జరిగే కార్యక్రమానికి భూ సమస్యల ప్రజలు,మేధావులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా బొంరాస్‌పేట్ మండల కన్వీనర్ శ్రీనివాసులు,అంబేద్కర్ యువజన సంఘం తాలూకా అద్యక్షులు యూ.రమేష్‌బాబు,ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ హక్కుల పోరాట సమితి జిల్లా అద్యక్షులు కొత్తూర్ చంద్రయ్య,సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బుస చంద్రయ్య,కేవిపిఎస్ ఉమ్మడి మహబుబ్‌నగర్ జిల్లా నాయకులు లక్ష్మయ్య, ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అద్యక్షులు సూర్యానాయక్‌లతో ఆయా సంఘాల నాయకులు అశోక్,వెంకట్,ఆశీనాథ్ తదితరులు పాల్గొన్నారు.



సదస్సు పోస్టర్‌ను విడుదల చేస్తున్న నాయకులు

## వీధికుక్కల బెడద నివారణకు చర్యలు తీసుకుంటాం : చైర్మన్



**నాగారం ఫిబ్రవరి23,ప్రభాతవార్త :**
వీధికుక్కల బెడద నివారణకు చర్యలు తీసుకోంటామని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని వీధి కుక్కలు స్వైరవిహారం చేయడంతో ప్రజలు భయభ్రాంతులకు గురి అవుతున్నారని మున్సిపల్ కార్యాలయంలో చర్యలు జరిపారు. ఈ సందర్భంగా చైర్మన్ చంద్రారెడ్డి వీధి కుక్కల బెడద నివారణకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ వాణిరెడ్డి ఆదేశించారు. ఈ విషయమై కమిషనర్ వాణిరెడ్డి మాట్లాడుతూ... మున్సిపల్ పరిధిలోని హోటల్స్, మాంసం దుకాణదారులు వ్యర్థాలను వీధుల్లో వేయకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. వీధి కుక్కల బెడదపై వెంటనే తగిన చర్యలు తీసుకుంటామన్నారు. కుక్కలకు సంతాన నియంత్రణకు వీలుగా స్టెరిలైజేషన్ ప్రక్రియను మరింత పకడ్బందీగా నిర్వహించేలా చూస్తామని మున్సిపల్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎన్విరాన్మెంట్ ఇంజినీర్ ప్రశాంత్, సానిటేషన్ జవాన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## జ్ఞాపకశక్తి పట్ల పిల్లల శాంపుల్స్ సేకరణ



**నాగారం ఫిబ్రవరి23,ప్రభాతవార్త :** నాగారం మున్సిపాలిటీ పరిధిలోని జడ్పిహెచ్ఎస్ హైస్కూల్లో మరియు ప్రైమరీ స్కూల్లో నేషనల్ ఇడినే డెఫిషన్సీ డిసర్డర్స్ కంట్రోల్ ప్రోగ్రామ్‌నీ కిసర మండల వైద్యఅధికారి డాక్టర్ సరితా ఆధ్వర్యంలో నాగారంలోని ప్రైమరీ స్కూల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చైర్మన్ చంద్రారెడ్డి హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో ఆరు సంవత్సరాల నుండి 12 సంవత్సరాల వయస్సు కలిగిన బాల బాలికలకు అయోడిన్ లోపం తెలుసుకోవడం కోసం వారి ఇంటి నుండి ఉప్పుని మరియు 5 మంది బాలికల యూరిన్ 4 మంది మాలల నుండి తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా మరి ఆరు నుండి 12 సంవత్సరాల పిల్లలలో వచ్చే లోపాలు అయోడిన్ రుగ్మతలు జ్ఞాపక శక్తి తగ్గడం జరుగుతుందని అందువలన ముఖ్యంగా ఈ 6నుండి 12 సంవత్సరాల వయస్సు పిల్లల శాంపుల్స్ తీసుకొని టెస్ట్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కీసర మండల వైద్య అధికారి డాక్టర్ సరిత, డాక్టర్ రీతు, మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ జి రేచల్, ఆశ రేణుక, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ సాధిద్దాం...చరిత్ర సృష్టిద్దాం

**-ఉద్యమనేత మందకృష్ణ మాదిగకు కానుక ఇద్దాం**

**-మండల ఎమ్మార్పిఎస్ ఇంచార్జీ పెంటనోళ్ల రవి కుమార్ పిలుపు**

**నందిగామ ఫిబ్రవరి 23,ప్రభాతవార్త :** ఎవరేన్ని అడ్డంకులు, కుట్రలు కుతంత్రాలు ,సృష్టించిన ఎస్సీ వర్గకరణ లక్ష్యం నేరవేరే వరకు అదరొద్దు బెదరొద్దని పిలుపునిచ్చిన ఎమ్మార్పిఎస్ జాతీయ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ పిలుపుమేరకు మార్చి 15న జరుపతలపెట్టిన హైదరాబాద్ ,విజయవాడ నగరాల సరిహద్దుల ముట్టడి కోసం మాదిగ జాతి బిడ్డలంతా ఎకమై కంకణం కట్టుకొని విజయవంతం చేయాలని నందిగామ మండల ఎమ్మార్పిఎస్ ఇంచార్జీ పెంటనోళ్ల రవి కుమార్ మాదిగ పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గీకరణపై దశాబ్దాల తరబడి మద్దతు ఇస్తున బిజెపి ఎస్సీ వర్గకరణ బిల్లు పెట్టాడానికి కాలయాపన చేస్తున్న ప్రభుత్వ దమననీతిని ఎండగట్టాలని కోరారు. ఈ యజ్ఞంలో యువకులు, విద్యార్థులు, ఎఎస్‌పి, ఎంఎస్ఎఫ్‌తోపాటు ఎమ్మార్పిఎస్ అనుబంధ సంఘాలన్ని ఎకమై సంగ్రామ యాత్రను, ముట్టడిని జయప్రదం చేయాలని కోరారు. ఈ ఉద్యమ పోరాటంలో శ్రమను, నిజాయితిని, సంకల్ప బలాన్ని నమ్ముకొని పని చేస్తే వర్గీకరణ సాధ్యమన్న మంద కృష్ణ ఆశయాన్ని నేరవేర్చి ఎస్సీ వర్గీకరణను సాధించి యావత్ మాదిగ జాతి జీవితాల్లో వెలుగులు నింపాలని కోరారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

**తలకొండపల్లి ఫిబ్రవరి 23,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రామానికి చెందిన గడనడ పెంటయ్య అనారోగ్యంతో మరణించడంతో ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ టి.చంద్రశేఖర్ రెడ్డి, మరియు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రేణురెడ్డిలు బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారికి 5వేల రూపాయలను ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతు సమన్వయ సమితి కో ఆర్డినేటర్ సొప్పరి శ్రీను, గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఏదుల రాజు, రాజేందర్, ఇట్యాల రవీందర్, అనంత రాములు, మల్లేష్, ఈదమయ్య, కుమార సెట్ కొత్తపల్లి పవన్, ఆంజనేయులు, జీవ, గురువయ్యా, అశోక్, తదితరులు ఉన్నారు.

**ఉప్పల ట్రస్ట్ ఆధ్వర్యంలో :** మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రామానికి చెందిన పెంటయ్య మరణించడంతో వైస్ ఎంపిపి శ్రీనివాస రెడ్డి ద్వారా విషయం తెలుసుకున్న జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ఉప్పల చారిటుబల్ ట్రస్ట్ ద్వారా 3వేల రూపాయలను ఆర్థక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పరమేష్, రాజశేఖర్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి నిర్మాణానికి ఉప్పల ట్రస్ట్ సాయం

**తలకొండపల్లి ఫిబ్రవరి23,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండలంలోని గట్టుఇప్పలపల్లి గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అసంపూర్తి ఇంటి నిర్మాణంలో భాగంగా గురువారం నిరుపేద కుటుంబానికి చెందిన మండ్ల పాండు, గన్నోజపు కృష్ణమాచారి ,బంగారుగడ్డ సాయమ్మల ఇంటి నిర్మాణం కోసం జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ట్రస్ట్ ద్వారా ఇసుక, తదితర సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా నిరుపేద కుటుంబాలకు చెందిన సభ్యులు ఉప్పల వెంకటేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి మ్యాక శ్రీనివాస రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ హరికిషన్ రెడ్డి, బాపు రెడ్డి, భాస్కర్ రెడ్డి, ఆలూరి పాండు, ఆంధ్ర కృష్ణారెడ్డి, పరమేష్, రవి, రాజశేఖర్, పాండు, మాధవ రెడ్డి, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుడి గృహ నిర్మాణానికి ఉప్పల చేయూత

**ఆమనగల్లు, ఫిబ్రవరి23, ప్రభాతవార్త:** ఆమనగల్లు పట్టణానికి చెందిన తెలంగాణ మలి దశ ఉద్యమకారుడు పశుపులేటి పరమేశ్ నిర్మించుకుంటున్న నూతన గృహ నిర్మాణానికి ఉప్పల ఛారిటబుల్ ట్రస్టు చైర్మన్, తలకొండపల్లి జడ్పిటీసి ఉప్పల వెంకటేశ్ చేయూతనందించారు. గురువారం నిర్మాణ స్థలంలో బోరుబావి త్రవ్వకాలు చేపడుతున్న తరుణంలో కల్వకుర్తి నియోజకవర్గ ఉప్పల వెంకటేశ్ మిత్రమండలి అధ్యక్షుడు టిప్పు సుల్తాన్ రూ. 25వేలు ఆర్థిక సహాయం అందజేశారు. తెలంగాణ మలిదశ ఉద్యమ సమయంలో హోంగార్డు ఉద్యోగంలో ఉన్న పసుపులేటి పరమేశ్ తన ఉద్యోగాన్ని వదులుకుని తెలంగాణ ఉద్యమంలో పాలుపంచుకున్నారు. కాగా పాత ఇళ్ళు శిథిలావస్తుకు చేరడంతో నూతన ఇంటి నిర్మాణానికి శ్రీకారం చుట్టగా ఉద్యమంలో ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకుని టిప్పు సుల్తాన్ ఆర్థిక సహాయం చేశారు. ఉద్యమకారులకు ప్రభుత్వం చేయూతనందించాలని పలువురులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మిత్రమండలి సభ్యులు రవీందర్, శంకర్, పసుపుల అశోక్, తాహేర్, ఫయాజ్, మహేశ్ పాల్గొన్నారు.



ఆమనగల్లులో పరమేశ్ ఇంటి వద్ద బోరుబావిని ప్రారంభిస్తున్న టిప్పు సుల్తాన్

# ప్రజారోగ్య పరిరక్షణకు ప్రభుత్వం పెద్దపీట

## -బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి



సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను పంపిణి చేస్తున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

**ఆమనగల్లు, ఫిబ్రవరి23, ప్రభాతవార్త:**
పోరాడి సాధించుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం స్వల్ప కాలంలోనే అభివృద్ధి పథం వైపు దూసుకుపోతుందని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. వ్యవసాయరంగం, ఉపాధి, మౌలిక వసతుల కల్పనతోపాటు ప్రజారోగ్య పరిరక్షణకు ప్రభుత్వం చేస్తున్న కృషి ఆదర్శంగా నిలిచాయని ఆయన కొనియాడారు. గురువారం నగరంలోని తన నివాసంలో కల్వకుర్తి నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల ప్రజలకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆయన పంపిణి చేశారు. ఈమేరకు వెల్దండ మండలం అజిలాపూర్ గ్రామస్థులు ఎస్. జంగయ్యకు రూ. 40, బి, యాదయ్యకు రూ. 52, పి, మల్లయ్యకు రూ. 19వేలు, ఎస్, రాజుకు రూ. 15వేలు, ఎంజి కాలనీ తండాకు చెందిన జుమానికి రూ. 36వేలు, చెదురువెల్లికి చెందిన బుజ్జికి రూ.14వేలు, ఆర్. రూప్లు రూ. 17,5వేలు, చెర్కూరుకు గ్రామానికి చెందిన డి. రాములమ్మకు రూ. 15వేలు, ఆమనగల్లు మండలం మేడిగడ్డకు చెందిన ఎన్. విజయ్‌కుమార్‌కు రూ. 30వేలు, మాడ్గుల మండలం హూస్యాతండాకు చెందిన బాబ్యానాయక్‌కు రూ. 60వేల రూపాయలను ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి క్రింద ఆర్థిక సహాయం మంజూరు చేసింది. ఈమేరకు కసిరెడ్డి లబ్దిదారులకు చెక్కులను అందజేశారు. ఈసంధర్బంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజారోగ్య భద్రతకు అత్యంత ప్రాధాన్యతినిస్తున్నారని కొనియాడారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించేందుకు ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేస్తున్నారని, మహానగరంలో వేల కోట్లు వెచ్చించి ఆసుపత్రులను నిర్మిస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా నూతనంగా బస్తీదవాఖానాలు ఏర్పాటు చేస్తూ ప్రజల చెంతకే వైద్యం అందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఎంతో మంది పేదలకు మెరుగైన వైద్యం అందించిన ఘనత బిఆర్ఎస్‌పార్టీకి దక్కుతుందన్నారు. కార్యక్రమంలో రూపం వెంకట్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# సురంగల్ గ్రామంలో జోరుగా కట్టమైసమ్మ విగ్రహ ఊరేగింపు

## -నేడు విగ్రహ ప్రతిష్టాపన, భోనాలు



**మొయినాబాద్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :**
జోరుగా కట్టమైసమ్మతల్లి విగ్రహ ఊరేగింపు నిర్వహించారు, గురువారం మొయినాబాద్ మండలంలోని సురంగల్ గ్రామంలో గత మూడురోజులుగా కట్టమైసమ్మ విగ్రహ ప్రతిష్టాపన కోసం పూజలు, యజ్ఞాలు నిర్వహించి, గురువారం పూజా కార్యాక్రమాల అనంతరం గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఊరు, ఊరంతా కలిసి గ్రామ పోలిమేరచుట్టు అమ్మవారి విగ్రహాన్ని ఊరేగింపు కార్యాక్రమం చేపట్టారు. అమ్మవారి విగ్రహ ఊరేగింపులో గ్రామంలోని ఆడపడుచులు సాకలు పెద్దఎత్తున చేసి, అమ్మవారికి భక్తి శ్రద్దలతో అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్బంగా గ్రామస్దులు, పెద్దలు మాట్లాడుతూ గత 3 రోజులుగా మా గ్రామంలో ఊరంతా కలిసి అమ్మవారి పండుగను ఘణంగా నిర్వహిస్తున్నారని, శుక్రవారం రోజు చివరిగా ఉదయం 7 గంటలకు అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన కార్యాక్రమం ఉంటుందని అన్నారు, అనంతరం అదేరోజు గ్రామ స్థులంతా, అమ్మవారికి భోనాలు నిర్వహిస్తారని అన్నారు, ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని గ్రామ సర్పంచ్, ఆలయ కమిటి, మరియు సర్పంచ్, మాజి సర్పంచ్‌లు తెలిపారు, ఈ కార్యక్రమానికి రాష్ట్రంలో ఆయా పార్టీల నాయకులు, మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొంటున్నారని తెలిపారు, గ్రామస్థులందరు అమ్మవారి నూతన ఆలయానికి అన్ని విదాల సహకరించారని, అమ్మవారు మా గ్రామాన్ని అన్ని విధాల సుఖసంతోషాలతో కాచి కాపాడుతుందని అన్నారు, అమ్మవారు కోలువైన మా గ్రామంలో ఎన్నో సంవత్సరాల తరువాత అమ్మవారి ఆలయనిర్మాణం మా ఆధ్వర్యంలో జరుగుతున్నందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ గడ్డం అంజిరెడ్డి లావన్య, నిర్దుల మహేందర్ రెడ్డి, మాజి సర్పంచ్‌లు, అవుసుల భాస్కరచారి, మ్యాకల రామచెంద్రయ్య, కోమటి విశ్వనాథం, గుమ్మాల సీతారామ్‌రెడ్డి, మ్యాకల మైసయ్య, ఎల్లని అశోక్ గౌడ్, వార్డు మెంబరు జవోజి రాజేష్, నిర్దుల నర్సింహారెడ్డి, కీసరి బుచ్చిరెడ్డి, సోమ గోపాల్ ఉప్పరి మహేందర్, ఈగ వినాయక్‌రెడ్డి, తధితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు ముఖ్యమంత్రిని అడిగె దమ్ముందా..? : శ్రీవర్ధన్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీవర్ధన్‌రెడ్డి

**జిల్లెడు చౌదరిగూడ, ఫిబ్రవరి 23,(ప్రభాతవార్త):**
పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై ముఖ్యమంత్రిని అడిగె దమ్ము షాద్‌నగర్ ఎమ్మెల్యేకు ఉందా అని బిజెపి రాష్ట్ర నాయకుడు, షాద్‌నగర్ నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీవర్ధన్‌రెడ్డి అన్నారు. గురువారం జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలో ప్రజా గోసా బిజెపి బరోసా స్ట్రిట్ కార్నర్ సమావేశాన్ని మండల అధ్యక్షుడు బోయ కుర్మయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధిని మరిచి ప్రగల్బాలు చెప్పుకుంటు కాలం వెల్లదీస్తున్నారని అన్నారు. గ్రామాల అభివృద్ధిని పక్కన పెట్టి రైతుల వద్ద నుంచి పొలాలు ఎలా లాగుక్కోవాలని పథకం వేస్తున్నారని ఆయన మండి పడ్డారు. లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు ఏర్పాటు చేస్తే రైతుల రెండు పంటలు వేసుకుని సుఖంగ జీవిస్తారన్న విశయాన్ని ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు ఎందుకు గుర్తించడం లేదని ఆయన అన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో రైతులు పొలాలు విక్రయించారని అన్నారు. కొందుర్గు, జిల్లెడు చౌదరిగూడ మండలాల్లో మాత్రమె కొంత మంది రైతుల వద్ద పొలాలు ఉన్నాయని పెర్కొన్నారు. రైతులు మొత్తం పొలాలు అమ్ముకున్న తరువాత ప్రాజెక్టు ఏర్పాటు చేస్తారా అని ఆయన ప్రశ్నించారు. పరిపాలన సౌలభ్యం కోసం మండలాలను ఏర్పాటు చేశామని చెప్పుకుంటున్న ప్రభుత్వం ఇప్పటి వరకు ఒక్క ప్రభుత్వ భవనాన్ని నిర్మించలేదని అన్నారు. అద్దె భవనాల్లో అధికారులు కాలం వెల్లదీస్తున్నారని ఆయన తెలిపారు. చౌదరిగూడలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ ధవఖాన, క్రీడాప్రాంగనం ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకుడు లక్ష్మికాంత్‌రెడ్డి, వెంకటేష్, శ్రీనివాస్, సురేష్, ప్రభు, నర్సింహులు, మల్లేష్, మహెందర్, చంద్రమౌళి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా పశువైద్యాధికారి డా. అంజిలప్ప**



గూడూరు గ్రామంలో గొర్రెల పెంపకం కేంద్రంలో నట్టల నివారణ వ్యాక్సినేషన్ కార్యక్రమంలో అధికారులు

**కందుకూరు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:**
గొర్రెలు, మేకల పోషణలో జాగ్రత్తలు పాటిస్తే మంచి ఫలితాలు ఉంటాయని జిల్లా పశుసంవర్ధక అధికారి డా అంజిలప్ప సూచించారు. నట్టల నివారణ చర్యలలో భాగంగా కందుకూరు మండలం గూడూరు గ్రామంలో జరిగిన ఉచిత పశు వైద్య శిభిరాన్ని అకస్మిక తనికి నిర్వహించారు. ఈ సందర్బంగా గొర్రెల ను మేకలను పరిశీలించారు. జీవనోపాధికోసం ప్రజలు పశుపోషనపైన అదారపడి జీవనం సాగించడం జరుగుతుందన్నారు. పోశించే మూగజీవాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎప్పటికప్పుడు వాటిని పరిశీలిస్తు వ్యాదులకు దూరంగా ఉంచాలన్నారు. ఈ సమయంలో నాటువైద్యానికి దూరంగా ఉండాలని పశువైద్యుల సూచనలు సలహాలను తీసుకుంటు శాస్త్రీయమైన వైద్యాని అందించేలా చూడాలని కోరారు. అదేవిదంగా ప్రభుత్వం అయా కాలాల కనుగునంగా ఉచిత వైద్యసేవలను అందిస్తు రైతులకు కాపరులను అప్రమత్తం చేస్తుందని అందులో బాగంగా నేడు మేకలు, గొర్రెలలో వ్యాపించే నట్టలను నివారించడానికి మందులను అందించడం జరుగు గుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఇట్లాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పశువులను సంరక్షించుకోవాలని కోరారు. నట్టల నివారణ వలన గొర్రెలు మేకలు దెబ్బతినకుండా బలిష్టంగా ఉంటాయని వాటి సంతానోత్పత్తి బాగుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మండల పశువైద్యాధికారి డా రేవతి, సిబ్బంది మాదవి, అంజనేయులు, రైతులు శ్రీశైలం, సురేష్, శ్రీకాంత్‌రెడ్డి, శ్రీదర్, తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మరుల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలి



కార్యక్రమంలో మాట్లాడుతున్న అడాల గణేష్

**యాచారం, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :**
కుమ్మరుల అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలని కుమ్మరుల సంఘం మండల అధ్యక్షుడు శ్రావణ్‌కుమార్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని సాయి శరణం గార్డెన్‌లో కుమ్మరుల ఆత్మగౌరవ సభ సన్నాహక సమావేశం శ్రావణ్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుమ్మర సంఘం జిల్లా నాయకులు అడాల గణేష్ విచ్చేసి మాట్లాడుతూ ఈ నెల 26న నిర్వహించే కుమ్మరుల ఆత్మగౌనరవ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కుమ్మరులు అన్ని రంగాల్లో రాణించాలంటే ఆర్థికంగా బలపడాలని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ప్రభుత్వం కుమ్మరుల సంక్షేమానికి భూములు కేటాయించి మండలాల వారీగా సంక్షేమ భవనాల నిర్మాణం కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గణేష్, కొండాపురం నాగరాజు, బసవపురం మల్లేష్, ఏరుకొండ రాములు, ఏరుకొండ శంకర్, లడ్డు చిలుకూరి నరసింహ, బత్తుల లక్ష్మణ్, చిలుకూరి బాలకృష్ణ, కాసుల పాండు, బస్వాపురం శివ, నడికుడి కృష్ణ, నడికుడి చంద్రయ్య, కొండాపురం మల్లేష్, కాకులారం జగన్, కాకినాడ దాసు, ఏరుకొండ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కొర్రెముల పంచాయతీలో అభివృద్ధి పనులపై చర్చ



కొర్రెముల పంచాయతీ సర్వసభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడుతున్న సర్పంచ్ వెంకటేశ్ గౌడ్

**ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:**
మండలంలోని కొర్రెములలో పలు అభివృద్ధి పనులు చేపట్టుటకు పంచాయతీ సమావేశంలో పలు తీర్మానాలు చేసినట్లు సర్పంచ్ ఒరుగంటి వెంకటేశ్ గౌడ్ తెలిపారు. సర్పంచ్ అధ్యక్షతన గురువారం పంచాయతీ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పంచాయతీలో అక్రమంగా నిర్మించిన మూడు ఇండ్లను కూల్చివేయాలని, ప్రభుత్వ పాఠశాలలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల కింద నిర్మాణా పనులు చేపట్టుట, డ్రైనేజీ మరమ్మత్తు పనులు చేపట్టుట, పంచాయతీ ఆదాయ వ్యయాలపై చర్చించి తీర్మానం చేపట్టినట్లు సర్పంచ్ తెలిపారు. సర్పంచ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపిటీసీ బోడ్డు వినోద, ఉప సర్పంచ్ కందుల రాజు ముదిరాజ్, కార్యదర్శి కవిత, వార్డు సభ్యులు ఎరుకల దుర్గారాజు గౌడ్, దయ్యాల ఆంజనేయులు, కోళ్ల ఈశ్వరి, కట్ట బార్గవి, జి. బాస్కర్, యు. సునీత, పి. బాబు, జువ్వ స్వామి, ఎం. సుష్మ, వి. అరుంధతి, గొబ్బరి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయానికి స్థలం ఇచ్చిన శ్రీనివాస్ గుప్త

**కొందుర్గు, ఫిబ్రవరి 23, (ప్రభాతవార్త) :**
గ్రంథాలయ నిర్మాణం కోసం స్థలాని విరాళంగా ఇచ్చిన పెద్ది శ్రీనివాస్‌గుప్తాను గ్రామ మండల ప్రజలు గ్రామస్థులు అభినందిస్తున్నారు. కొందుర్గుకు చెందిన పెద్ది శ్రీనివాస్ గుప్త వారి తాత నాయనమ్మలైన పెద్ది రాంచంద్రయ్య, లక్ష్మీ నర్సమ్మల జ్ఞాపకార్థం గ్రామంలో గల 3 లక్షల విలువైన 700 గజాల ఖాళీ స్థలాన్ని గురువారం గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ వెంకటరమణారెడ్డి, కార్యదర్శి మనోజ్‌కుమార్‌ల సమక్షంలో గ్రంథాలయ సంస్థ పేరు మీద రిజిస్ట్రేషన్ చేశారు. సాయంత్రం కొందుర్గులో శ్రీనివాస్ ఇంటి ఆవరణలో బీఆర్ఎస్ యువ నాయకుడు ఎల్లనమోని మురళీ యాదవ్ స్థల దాతను పూలమాలలు, శాలువలతో సన్మానించారు. బావి తరాల కోసం స్థలాన్ని విరాళంగా ఇచ్చినందుకు ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ రాజేష్‌పటేల్, సీనియర్ పాత్రికేయులు కృష్ణయ్యగౌడ్, బీఆర్ఎస్ నాయకులు జగదీ శ్వర్‌గౌడ్, రామకృష్ణ, జగ్గమొల్ల గోపాల్, బాల్‌రాజ్, బందులాల్, న ర్సింలుగౌడ్, కొండి యాదయ్య, శ్రీనివాస్‌రెడ్డి, నీల నర్సింలు, చిల్క మర్రి కృష్ణయ్య, కారు కొండ యాదయ్య, శశిధర్, ఏ.మాణయ్య, విజ య్‌కుమార్, మహేష్, ప్రభుదాస్, వేణుగోపాల్, నర్సింగ్‌రావు పాల్గొన్నారు.



స్థల దాతను సన్మానిస్తున్న యువ నాయకుడు మురళీయాదవ్, తదితరులు

## చెన్నారం గ్రామంలో ఘనంగా బ్రహ్మోత్సవాలు



**తలకొండపల్లి ఫిబ్రవరి23,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల పరిధిలోని చెన్నారం గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. గ్రామంలో గణపతి, శివలింగం, నంది, పార్వతి దేవి, సీతారామ లక్ష్మణ, బలిపీఠ, ఆంజనేయస్వామి ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమాలు గురువారం ప్రారంభమయ్యాయి. గ్రామ సర్పంచ్ స్వప్న భాస్కర్ రెడ్డి దంపతులతో పాటు చైర్మన్ జి రాములు మరి కొంత మంది గ్రామ దంపతులు యజ్ఞం కార్యక్రమం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాత ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద ధ్వజస్తంభం ప్రతిష్ట కార్యక్రమం పెద్దఎత్తున నిర్వహిస్తున్నట్లు నరగామ సర్పంచ్ స్వప్న భాస్కర్ రెడ్డి తెలిపారు. మంట పారాధన, హారతి ,మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వితరణ సాయంత్ర హోమం కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. గ్రామంలోని ప్రజలందరూ తమ దంపతులతో కలిసి పెద్ద ఎత్తున నిర్వహించిన హోమం కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సందర్భంగా గ్రామంలోని రైతులందరికి పంటలు విరివిగా పండాలని గ్రామ ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని దేవతలకు మొక్కుకున్నారు.

## సిఎం సహాయనిధి పేదలకు వరం



**తలకొండపల్లి ఫిబ్రవరి23,ప్రభాతవార్త :** సిఎం సహాయనిధి పథకం నిరుపేదలకు వరంగా మారిందని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. గురువారం తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామానికి చెందిన వట్టెల ఎల్లయ్యకి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సహకారంతో మంజూరైన 12వేల రూపాయల చెక్కును ఎల్లయ్యకు శ్రీనివాస్ యాదవ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఆపదలో ఉన్న ప్రతి ఒక్క నిరుపేద కుటుంబ సిఎం సహాయనిధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజు గుపానత, రాఘవేందర్, చంద్రయ్య, రవి, మహేష్, నేత, పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి ఆలయానికి గంట ప్రదానం



నూతన గుడిగంటను ప్రధానం చేస్తున్న ఆమనగల్లు కౌన్సిలర్ చెక్కాల లక్ష్మణ్

**ఆమనగల్లు, ఫిబ్రవరి23, ప్రభాతవార్త:**
నూతనంగా నిర్మించిన శ్రీఆంజనేయస్వామి ఆలయానికి ఆమనగల్లు మున్సిపాలిటీ 15వ వార్డు కౌన్సిలర్ చెక్కాల లక్ష్మణ్ నూతన గుడి గంట ప్రధానం చేశారు. తలకొండపల్లి మండలం చెన్నాంతం గ్రామంలో నూతన ఆంజనేయస్వామి దేవాలయాన్ని నిర్మించారు. గురువారం కౌన్సిలర్ చెక్కాల లక్ష్మణ్ చేతుల మీదుగా ఆలయ అభివృద్ధి కమిటీకి నూతన గుడి గంటను అందజేశారు. ఈమేరకు ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజలలో లక్ష్మణ్ పాల్గొని ఆంజనేయస్వామిని పూజించారు. కార్యక్రమంలో సర్పంచ్ తిప్పిరెడ్డి స్వప్న, భాస్కర్‌రెడ్డి, నాగోజు వరలక్ష్మి, రామాంజనేయచారి, ఈదప్పరెడ్డి, యాదగిరి, శివచారి, కృష్ణారెడ్డి, శ్రీశైలం, బుచ్చిరెడ్డి, మల్యానాయక్, పాండు తదితరులు ఉన్నారు.

## ఘనంగా సంత్ గాడ్గే బాబా జయంతి



గాడ్గే బాబా చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న వర్కాల శేఖర్

**ఆమనగల్లు, ఫిబ్రవరి23, ప్రభాతవార్త:** ఆమనగల్లు పట్టణంలో గురువారం సంత్ గాడ్గే బాబా జయంతి వేడుకలను అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. బహుజన సేనా జిల్లా అధికార ప్రతినిధి వర్కాల శేఖర్ ఆధ్వర్యంలో బాబా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈమేరకు సంత్ గాడ్గే బాబా చిత్రపటాన్ని ఏర్పాటు చేసుకుని పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బాబా చేసిన సేవలను కొనియాడారు. సామాజిక సేవలను కొనసాగాలే సంత్ గాడ్గే బాబా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించేవారని, సంఘసంస్కర్తగా మహారాష్ట్ర ప్రజలకు సుపరిచితులని అన్నారు. బాబా చూపిన సేవాభావంతో నిరుపేదలకు ఎంతో మేలు జరుగుతుందని వర్కాల శేఖర్ కొనియాడారు. కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ క్లబ్ పారా ఆర్గనైజర్ కొమ్ము తిరుపతి, నర్సింహ్మా, ఉప్పల రాములు, ఎస్, నర్సింహ్మలు, కేశమల్ల బిక్షపతి, డీలర్ అంజయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ రికార్డులను పకడ్బందీగా నిర్వహించాలి

**షాబాద్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :**
గ్రామపంచాయతీ రికార్డులను పకడ్బందీగా నిర్వహించాలని షాబాద్ ఎంపీడీవో అనురాధ తెలిపారు. బుధవారం షాబాద్ మండల పరిధిలోని రుద్రారం గ్రామ పంచాయతీని ఆమె సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈసందర్భంగా పంచాయతీ కార్యదర్శి ఇతర సిబ్బందితో మాట్లాడుతూ.... గ్రామపంచాయతీ రికార్డులను ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వహిస్తూ గ్రామంలోని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఇంటి బిల్లులు సకాలంలో చెల్లించి గ్రామాభివృద్ధికి పాటుపడాలన్నారు. గ్రామపరిశుభ్రంగా ఉన్నప్పుడే వ్యాధులు ప్రబలకుండా ఉండి అందరూ ఆరోగ్యంగా ఉంటారన్నారు. పరిశుభ్రతపై అందరూ దృష్టి పెట్టాలన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ స్వర్ణలతసతీష్‌యాదవ్, పంచాయతీ కార్యదర్శి, ఇతర సిబ్బంది ఉన్నారు.



రుద్రారం గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలిస్తున్న ఎంపీడీవో అనురాధ